# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక



**Visit TFAS Home Page http://www.tfas.net May – June 2006**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Satya Nemana**
**32 Orchard Avenue West**
**Holmdel, NJ 07733**

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901

**Return Service Requested**

# Stone & Tile Outlet

**Warehouse Outlet - Factory Direct to You**

**Granite** · **Marble** · **Porcelain**
**Slate** · **Ceramic** · **Onyx**
**Travertine** · **Tumbled Stones** · **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles · 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom · 100's of colors & styles

In-House Designers · Free Estimates · Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops · Vanities · Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 23   సంచిక : 3

మే - జూన్ 2006



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor:** **Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri


## మా మాట

తెలుగు కళా సమితి తల్లులకు, తండ్రులకు ఆలస్యంగా Mothers Day/ Fathers Day శుభాకాంక్షలు. క్రొత్త కార్యవర్గం 2006-2007 term ప్రారంభించారు. వీరి పేర్లు, ఫోను-ఈ-మెయిల్ వివరాలు ఈపేజీలోనే ఉన్నాయి మీకు అవసరం అయితే. మీచిరునామా మారితే వెంటనే సత్య నేమానకు ఈ-మెయిల్ ద్వారా తెలియజేయండి.

ఇక్కడ మన జీవితం పిల్లలు (లేక మనవలు), ఇల్లు-బయట పనులు, బంధు-మిత్రుల రాక పోకలు, సాంఘిక-సాస్కృతిక కార్యక్రమాలతో హడావిడిగా ఉంటుంది. ఎన్నో పత్రికలు (internet మీద కూడా) ఉన్నా చదవడానికి కాలం సరిపోదు. ఇటువంటి పరిస్థితులలో తెలుగు జ్యోతి ఎంతమంది, ఎంతశ్రద్ధతో చదువుతారా అని నాకు సందేహం కలుగుతుంది తరచు. ఎవరో అన్నారు: తెలుగు వాళ్ళు ఏమన్నా బాగుండక పోతే వెంటనే అనేస్తారు. ఏమీ అనకపోతే బాగానే ఉందన్నమాట. ఇక బాగుంది అంటే చాల బాగుందన్నమాట. తెలుగు జ్యోతి గురించి 1% బాగుందంటారు, 99% ఏమీ అనరు. అందుకే మీఅభిప్రాయాలు కావాలి: ఎటువంటి కథలు, వ్యాసాలు, గేయాలు మీకు నచ్చుతాయో చెప్పండి. మాకు దగ్గరలో ఉంటే typing-mailing కి సహాయం చేయగలిగితే చెయ్యండి.

\- భావరాజు మూర్తి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట -- | 3 |
| From the President/Essay Competition | 5 |
| Community news/Dance & Music | 5 |
| Community news/Vikram Akula | 5 |
| కింకర్తవ్యం - మంగళా కందూర్ | 11 |
| అద్వైతమకరందం - చింతపల్లి గిరిజాశంకర్ | 16 |
| పోయేకాలం - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 19 |
| మెఱుపులు: -- వేమూరి వేంకట రామనాధం | 20 |
| తె.క.స. సంక్రాంతి ముగ్గులు -- | 21 |
| సంస్మరణం - బి.వి.యస్.యస్. పద్మ | 22 |
| మంచిసలహాఇచ్చానా - మాలెంపాటి ఇందిర | 26 |
| TFAS Membership Form - | 32 |
| ఆలోచనలు - వైదేహి శశిధర్ | 32 |
| వేకువసంధ్య - నారాయణ స్వామి | 33 |
| జైహనుమాన్ - చలపతి మానికొండ | 34 |
| అమ్మ, మాఅమ్మ - చలపతి మానికొండ | 34 |
| వంటా-వార్పు - పరిణం లక్ష్మి | 36 |
| తధాగతునికి... - జి.వి.ర్.కె. శర్మ | 37 |
| Telugu Classes at Columbia Univ. - | 37 |


**ముఖచిత్రం:**
**అమూల్య ఉప్పల**
(First prize - TFAS Sankranti Rangoli Competitions)


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

*****************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

*****************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

## From the President......

సభ్యులందరికి కొత్త కార్యవర్గం నుండి వందనాలు. శ్రీ శీతాల రామకృష్ణ గారు క్రితంసంచికలో సూచించినట్లు వారి అద్యక్షతలో సమితి ఆర్థికంగా పటిష్టత సాధించింది. శ్రీ మునిరత్నంగారు ప్రవేశపెట్టిన టెన్నిస్ పోటీలు, సభ్యుల ఆదరణతో ఉగాది, దీపావళి వేడుకలు మళ్ళీ ప్రతియేటా కొనసాగి చాల మందిని ఆకర్షించగలవని ఆశిస్తున్నాము.

చిరకాలంగా కార్యవర్గంలో ప్రముఖ పాత్రవహించిన కార్యదర్శి మంజు భార్గవగారు తమ పదవి విరమణ చేశారు. ఆమె కార్యవర్గం విడిచిపెట్టినా తమ అండదండలు సమితికి ఎప్పుడూ వుంటాయని వక్కాణించారు. ఆమె సమితికి చేసిన ప్రసంశనీయమైన సేవలు గుర్తించి త్వరలో ఆమె తిరిగి కార్యవర్గంలో చేరగలరని ఆశిస్తూ, కార్యవర్గం శ్రీ వూటుకూరి విజ్ఞాన కుమార్ గారిని కొత్త కార్యదర్శిగానూ, శ్రీ సత్య నేమాన గారిని సభ్యవర్గ సేవల స్థానానికి ఎన్నుకొన్నది.

వెబ్‌సైట్ కళాకాంతులతో ఆకర్షణీయంగా రూపొందించడానికి అనంత సుధాకర్, సత్య గార్లు పూనుకొన్నారు. తరచు చూసి మీఅభిప్రాయాలు వారికి తెలియచేయండి.

మన పిక్నిక్ కు ఆగస్టు 6 ఆదివారం మెర్సర్ పార్కు ఈస్ట్ లో ఏర్పాటు చేస్తున్నాము. సునీత కానుమూరి, సత్య నేమాన ఈబాధ్యత వహిస్తున్నారు. మీసలహాలు, సహకారం అందించి ఉత్సాహంగా మీ బంధుమిత్రులతో ఆటపాటలు, వినోదాలలో పాలుపంచుకొని విజయవంతం చెయ్యండి.

మన సమితిలో సభ్యత్వ సంఖ్య గణనీయంగా పెంచడానికి మీసలహాలు, అభిప్రాయాలు పంపడి. పది, పదిహేను సంవత్సరాల తర్వాత సమితి చైతన్యవంతంగా వర్ధిల్లుతూ ఉండటానికి యువతరం ఆసక్తులు, అభిరుచులు తెలుసుకొని వాటికి అణుగుణంగా కొన్ని కార్యక్రమాలు రూపకల్పన చెయ్యవలసిన అవసరం చాలవుంది.

--- ఏలేశ్వరపు రామకృష్ణ.

## Essay competition for High School Students

Telugu Fine Arts Society will award prizes to honor the memory of Dr. Yellapragada Subbarao, whose pioneering medical research in the US at Harvard Medical School has led to discovery of drugs that saved millions of lives. More details at http://medind.nic.in/jac/t01/i1/jact01i1p96.pdf

The purpose of these prizes will be to kindle interest among the high school students to study the life and work of scientists of Indian origin, either past or contemporary, who have made significant contributions to the advancement of medicine and alleviation of human suffering.

Details of the essay competitions will be announced by June 15, on the TFAS web site www.TFAS.net.

The 2006 competition will be coordinated by Dr. Ramakrishna Seethala of Bristol-Myers Squibb. Dr Seethala's contributions to pharmaceutical research can be seen at http://www.chipsbooks.com/hbdrug.htm. Prizes will be awarded at TFAS Deepavali celebration in Oct/Nov 2006.

### Reviving Indian Dance and Music: South meets North

The cynosures of New Jersey have been treated to an evening of pure classical artistry on May 6 at Nicholas Center, Rutgers University. The Gandharva festival 2006,organized by the Madhyam group, presented a spectacular Indian music and dance program featuring distinguished musicians from abroad and dancers who have settled in New Jersey.



This 6hour program featured mellifluous music featuring guest vocalist Ashwini Bhinde, keyboard player Abhijit Pohankar and acclaimed flutist Rakesh Chaurasia. The later half of the show was dedicated to an exemplary dance performance by Divya Yeluri (Kuchipudi) and Archana Joglekar (Kathak) blending the precision and gait of the Kathak dance form with the delicacy and suppleness of the Kuchipudi dance style, with live Orchestra comprising of extremely good accompanists in both Hindustani and Carnatic music forms.

The opening number was “Ananda Tandavam” – a traditional Kuchipudi item wherein the dancers depict Lord Shiva performing the legendary Shiva tandavam in rhapsody wherein all the celestial beings too play the musical instruments and join in the rhythm of this cosmic dance.



The next item was a “Tarangam”- Marakata Mani Maya Chela, performed by Divya Yeluri in the Kuchipudi style.

The last item was a solo by Archana Joglekar starting with the well known Tulsidas bhajan “Sri Rama Chandra”, wherein she depicted the martial episode of Ramayana beginning with the formation of the varadhi “the bridge” by Hanuman and the others, followed by Rama- Ravana Samharana and also added a beautiful tail piece “ Mandodari Vilaap”.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

## Vikram Akula, SKS Founder & CEO, Named to Time Magazines's Top 100 List

Recognized for his vision and leadership as the Founder and CEO of SKS Microfinance, one of the world's fastest growing microfinance institutions, Vikram Akula has been named by TIME Magazine as one of "The People Who Shape Our World" for 2006. The annual list that celebrates the lives and ideas of the world's most influential people was released today and includes global leaders such as Bill Clinton, Bill & Melinda Gates and George W. Bush.

Vikram joins Nandan Nilekani, Infosys Founder and President, as one of two Indians to make the list. He was highlighted for his work as a pioneer in the microfinance industry and dedication to improving the lives of the poor in India. Born in India and raised in the US, Vikram founded SKS in 1998 to empower the poor to become economically self-reliant by providing financial services in a sustainable way. "Even though it's my name on the list, the true honorees are our clients across the country who struggle everyday to overcome poverty and inspire us with their courage," said Vikram. "I started SKS because I was overwhelmed by the poverty I saw in India and was looking for a way to catalyze rapid economic development for the poor," he continued. Today, SKS is one of the fastest growing microfinance organizations in the world, having disbursed over $52 million (Rs 240 crores) in loans to 221,000 women clients in poor regions of India. "This is a great recognition of the pioneering microfinance movement in Andhra Pradesh. It highlights the tremendous groundwork done by microfinance practitioners—both government and private institutions—in bringing finance to the poor," added Vikram.

Vikram has dedicated much of his professional life to addressing India's poverty. Prior to launching SKS, Vikram was a Fulbright Scholar in India, during which he coordinated a government-funded (Jawahar Rozgar Yojana) action-research project on providing microfinance for food security. He has also worked as a community organizer with the Deccan Development Society in Andhra Pradesh and as a researcher with the Worldwatch Institute, where he wrote articles on poverty and development. He holds a BA from Tufts, an MA from Yale and a Ph.D. from the University of Chicago, where his dissertation focused on poverty alleviation strategies (Reprinted from McKinsey News, May 15, 2006).



Vikram, son of Smt. Padma and Dr. Krishna Akula of Schenectady, NY, was born in Hyderabad and moved to the US when he was 3 years old. In high school, he was student body president 4 years in a row. He was interested in community service and social development from a young age, largely sparked by his time in India every summer of his youth. During these visits to India, he was overwhelmed by the amount of poverty he saw-especially when contrasted with the wealth of the United States. These impressions made him promise to himself that someday he would do something to help eradicate poverty in India.

While at Tufts University, he was inspired by Gandhi's writings concerning the ideas of economic self-reliance. After receiving BA in Philosophy and English from Tufts, Vikram returned to India to work with an NGO as a community organizer. That NGO followed an integrated rural development approach in which an NGO takes up a number of activities. It was a great learning experience, but the key lesson from that work was that, of the development interventions, the single most important for the poor was economic development. Economic development was the foundation on which other development—such as education and health--can be built.

Vikram then went back to the US, did his Masters at Yale University and returned back to India as a Fulbright scholar to coordinate a project on providing microfinance to marginal farmers. He did this under the auspices of an NGO and the key lesson from that experience was that the way microfinance was being done by NGOs was extremely inefficient and that the existing model would never scale to reach all of India's poor.

He continued his education at the University of Chicago, and received a Ph.D focused on microfinance. Microfinance is about providing financial services to the poor, most often in the form of loans, as well as insurance. By giving women and families access to finance, microfinance provides the opportunity to start income-generating activities and increase the daily, weekly, monthly and yearly income of entire families. At the University of Chicago, he realized the potential of microfinance but wanted to explore how to scale up to reach more poor people. One key insight he had was that the NGO sector could leverage principles of successful global businesses. Two ideas in particular were (1) standardizing processes and (2) using technology to automate activities.

The impetus for standardization was having seen NGOs having wide disparities in quality from village center to village center and from loan officer to loan officer—this prevented rapid scaling. On the other hand, corporations like Coca-Cola for example, had very standardized processes and could penetrate the Indian rural market quickly whereas NGOs had only scaled outreach to about 10-15% of the poor.

The impetus for using technology to automate processes was that microfinance is extremely manually intensive—manual passbooks, manual collection sheets, manual branch offices and manual consolidations. But with millions of more transactions than a retail bank, this makes things costly and time-intensive. Automation, I thought, could streamline processes, increase productivity, and enable rapid scaling.

Implementing these two principles, automation and standardization have contributed to the success of SKS Microfinance. SKS began in 1998 in only one district in the Telengana region of Andhra Pradesh. Since then, its growth has

## Aravind Doshi, M.D.

(Gujarati & Hindi)

## Aparna Chandrasekaran, M.D.

(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

## Office Hours:

Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:

Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

been tremendous. SKS lead the microfinance industry in a number of areas, and has been recognized for its high quality service to the poor, including our sensitivity to clients, low costs of delivery, innovation, and transparency. SKS Microfinance is one of the fastest growing microfinance organizations in the world, having provided over $52 million (Rs 240 crores) in loans to 221,000 women clients in poor regions of India. Borrowers take loans for a range of income-generating activities, including livestock, agriculture, trade (such as vegetable vending), and production (from basket weaving to pottery). SKS also offers interest-free loans for emergencies as well as life insurance to borrowers. Its affiliate, SKS Education, provides education services to poor children, including running a government-funded school for girls who have dropped out of school.

SKS currently has 85 microfinance branches in the states of Andhra Pradesh, Karnataka, Maharashtra, Orissa and Madhya Pradesh and will be launching in 5 more states of India this year in pursuit of its goal to reach 700,000 clients by March 2007. In the last year alone, SKS Microfinance has achieved nearly 300% growth, with a current portfolio of $25 million (Rs 90 crores) and a 98% on-time repayment rate.

In addition to rapid expansion, SKS leads the industry in technology innovation and transparency. It is one of the first MFIs in the world to have a fully-automated MIS that streamlines operations and helps reduce transaction costs. It also has set global standards for transparency, having twice received recognition in CGAP's worldwide microfinance transparency competition.

Through his experiences over the past 15 years, Vikram has come to see microfinance as the most effective way to eradicate poverty. The impact from microfinance is tremendous.

People earn income and build assets, families eat better, they can afford health care, and children are more likely to attend school. This is not to say that microfinance is the only development intervention, but microfinance is an important first step as it provides the economic base to serves as a foundation for other development initiatives, such as in the areas of health and education.

Vikram believes that it is important for NRIs (in addition to resident Indians) to contribute to the growth of India. For Vikram, this translated to founding and leading SKS Microfinance to deliver finance to the poor, thereby helping to eradicate poverty in India. It has been an empowering experience, not only for the women we serve, but also for him and the SKS organization. From our 221,000 members across the country, SKS has learned what it means to be heroic---these women, our clients, face insurmountable odds and yet have the courage and perseverance to make a better life for themselves and their families. They are an inspiration to all the poor and the downtrodden.

To NRIs throughout the world (and for resident Indians as well), Vikram makes an ardent plea to challenge themselves to do extraordinary things because we, as individuals, can often live up to that challenge, and succeed beyond what we ever dreamed possible.

SKS has received numerous awards including the CGAP Pro-Poor Innovation Award, the ABN-AMRO/Planet Finance Process Excellence Award, the Digital Partners SEL Award, and the Grameen Foundation USA Excellence Award. SKS was also a finalist for the Berkeley Haas School Social Venture Competition and the Stockholm Challenge. SKS is the only MFI in India to receive the MIX Transparency Certification. SKS was selected by Unitus as the most promising microfinance organization in India. www.sksindia.com

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

**DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP**

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

# కిం కర్తవ్యం!

మంగళా కందూర్, Fond Du Lac, WI

నీలవేణి ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా విమానం గగనమార్గాన మేఘాలను దాటాక నింపాదిగ నడుంకువున్న బెల్టుతీసి, ఎయిర్ హోస్టెస్ ఇచ్చిన డ్రింకును సిప్ చేస్తూ ఆలోచనల్లో పడింది. ఎప్పుడో ఇరవై ఏళ్ళ క్రితం విడిపోయిన తన తల్లితండ్రులను కలుసుకోవటానికి ఇండియా వెళ్తున్నది కెనడానుంచి. అసలు తనను కన్న తల్లితండ్రుల జ్ఞాపకాలు గొప్పగ దాచుకోవలిసినవేమీకావు. ఇద్దరూ తమ స్వార్థాన్ని చూసుకున్నారేగాని, పిల్లల గురించి ఆలోచనే లేదు. ఇంట్లో ఎప్పుడూ పోట్లాడుకునేవారన్నది మాత్రం కాస్త గుర్తుంది తనకు. తనను పెంచిన తల్లితండ్రులు తనకు ఏలోటూ కలుగనీయక ప్రేమానురాగాలను పంచడంవల్ల కన్న తల్లితండ్రులెప్పుడూ తనకు గుర్తు రాలేదు.

నాన్నగారు అమ్మతో విడిపోయాక ఒక తమిళ అమ్మాయిని వివాహమాడి చెన్నయ్‌లోను, అమ్మ ఒక కన్నడ అబ్బాయిని పెళ్ళాడి కర్ణాటకలోని బళ్ళారిలో వుంటున్నారని నాన్న ద్వారా తెలిసింది. తన దగ్గర ఎప్పుడూ ఒక PC వుంటుంది కాబట్టి, అందరినీ సులభంగ contact చేయగలుగుతుంది. తన ఆలోచనలనుండి బయటపడి internet చూడటంలో మునిగిపోయింది నీలవేణి.

మీనంబాకం ఎయిర్‌పోర్ట్‌లో ఇమ్మిగ్రేషన్ ముగించి, బయటకి వచ్చేటప్పుడికి నాన్నగారు కనిపించారు. ఆయన ఫొటో చూడటంవల్ల బాగానే గుర్తు పట్టింది. ప్రొద్దుట ఏడుగంటలే అయినా ఎండ వేడి బాగానే వుంది. Taxi AC అవటంవల్ల లోపల చల్లగ బాగుంది. నాన్నగారు family తో నందనంలో వుంటున్నారు. కలివిడిగ మాట్లాడక పొడిపొడిగ మాట్లాడేరు. తమకు ఎక్కువ పరిచయంగాని, సంబంధాలుగాని లేవుగా మరి!

'నాన్నా చెల్లి, తమ్ముడు ఏంచేస్తున్నారు?'

'సరూ ఇంజనీరింగు, కాశ్ MBA చేస్తున్నాడు'

'ఇంట్లో వుంటారా ఇప్పుడు?'

'ఊహు, 7గంటలకంతా కాలేజి బస్‌లో వెళ్ళిపోతారు.'

'మరి రావటమో!'

'కాలేజి 3గంటలకంతా అయిపోతుంది. కాని, వీళ్ళు లైబ్రరి, ఫ్రెండ్స్ అంటూ 6గంటల దాకా రారు ఇంటికి.'

సంభాషణలు cut అయ్యాయి. ఊహూ ఇంకేమైనా అడిగి మాటలు పెంచాలి.

'మీరూ ఆంటీ వర్కుకు ఎప్పుడెల్తారు? ఇంట్లో పనులు ఎలా చేసుకుంటారు?'

'మేమిద్దరం ఒకే ఆఫీసు కాబట్టి కలిసే వెళ్తాం. పిల్లలు కాలేజి క్యాంటీన్‌లోను, మేము ఆఫీసు క్యాంటీన్‌లోను lunch తీసుకుంటాం కాబట్టి వంటపని అంతగా వుండదు. బ్రేక్ ఫాస్టు ఇద్దరం కలిసి వండుకుంటాం. 9గంటలకంతా ఆఫీసుకెళ్తాం.'

ఇక చెప్పటానికి ఏమీ లేనట్టుగ బయటకి చూడసాగారు. తన గురించి ఏమీ అడగలేదు. తను అతనకి కూతురనే సంగతి కూడా మరిచిపోయినట్టున్నారేమో! చాల సంవత్సరాల తర్వాత కలవడం వల్ల కాబోలు ఈదూరం. కొన్ని రోజులు కలిసివుంటే దగ్గరితనం వస్తుందేమో! 2,3 వారాలు తనదగ్గరుండి, ఆపైన అమ్మదగ్గరకు వెళ్ళమన్నారు.

గ్లోబలైజేషన్ అయ్యాక ఇండియా బాగా అభివృద్ధి చెందినదనటానికి నిదర్శనం దారిలో కనిపించిన 4-5 five star hotels! నందనంలోని దేవర్ విగ్రహం వద్ద కుడికి తిరిగితే మొదటి రైట్ టర్నింగు వీళ్ళ కాలనీ. రెండువైపులా పెద్దపెద్ద చెట్ల చల్లదనం హాయ్‌ని కలిగించింది. సుమారు 250 కి పైగా వున్నాయి flats. ఒక్కో బ్లాక్ లో 8 flats. నాన్నగారు 3వ అంతస్తులోని ఎదురెదురుగ వున్న రెండు flats కొని మధ్యలో గోడ తీసి కలుపుకున్నారట! ఒక్కటే లోపం. లిఫ్ట్ లేదు. చాల ఏళ్ళుగ వుండటంవల్లనూ, అన్నింటికి సెంటర్ కాబట్టి ఈ కాలనీ వదలబుద్ధి అవలేదన్నారు. పైగా సెక్యూరిటీ చాలా బాగుందని, సేఫ్ ప్లేస్ అనికూడా అన్నారు. నాన్నగారేమో అవలీలగ 45 మెట్లు చకచక ఎక్కారు. అలవాటు లేనందువల్ల నెమ్మదిగ ఎక్కి ఆయాసపడింది. తలుపు దగ్గర ఆంటీ ఎదురొచ్చి ఆప్యాయంగ తీసికెళ్ళారు. పనిమనిషి కాబోలు లోపల పని చేస్తోంది. AC వుండటంవల్ల హాయిగానే వుంది. ఓ ఐదు నిమిషాల్లో నాన్నగారు మైక్రోవేవ్‌లో అందరికి కాఫీ చేసి పట్టుకొచ్చారు. ఎలాగైనా బ్రూ కాఫీ రుచియే వేరు. ప్రతి రూముకి AC వుంది. Big Flats, 2bedrooms, 2bath rooms, Drawing cum Dining, kitchen+2small బాల్కనీలు. బాగానే వున్నయి మరి. ఈ flats ప్లస్ పాయింట్ ఏమిటంటే ప్రతి ఒక్కరికీ ఇండిపెండెంట్ over head tanks వుండటం. ప్రతి flat కు chute వుండటం వల్ల ఎప్పటి చెత్త అప్పుడు స--ర్--ర్ అని క్రిందికెళ్ళిపోతుంది. ఈ రెండు సదుపాయాలు క్రొత్తగ కట్టే flatsలో లేవు.

చెన్నయ్‌లో నీటి ప్రాబ్లెం వుంది. రోజు విడిచి రోజు వస్తాయి నీళ్ళు. కాని, పై రెండు టాంకులు నిండుతాయి. వీళ్ళకు రెండు flats కాబట్టి ఫరవాలేదు. కార్పొరేషన్ నీళ్ళు లేనప్పుడు టాంకర్స్ ద్వారా తెప్పించుకొంటారు. అప్పుడేమో ఒక్కక్క flat కు వెయ్యి రూపాయలవుతుందట. ఇది కాక వంటకు, త్రాగటానికి కొనే cans కు మరో 500 రూ.లు!

8:30 కంతా బ్రేక్ ఫాస్టు ముగించాం. సర్దటం కూడా ఆంటీ ఒక్కరే కాక అందరం కలిసే చేసుకున్నాం. పనిమనిషి వెళ్ళిపోయింది




16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

కాబట్టి ఎవరి ప్లేట్ వారే కడుక్కున్నాం. ముఖ్యంగ గమనించినదేమిటంటే ఆ క్లీన్ చేయడం చాల న్యాచురల్‌గ చెయ్యి కడుక్కున్నట్టు వుందే కాని, కష్టపడినట్టుగ అనిపించలేదు. ఇండియా డెవలప్ అయిందనటానికి ఇది కూడ ఒక నిదర్శనమేకద! మొదట్లో అయితే మగవారు హాయిగ లేచిపోయి, పేపర్ చదువుకొంటుంటే స్త్రీలు ఆపసోపాలు పడి పనులు చక్కబెట్టుకొని మరీ వెళ్ళేవారు ఆఫీసులకు.

ఇద్దరూ ఆఫీసుకు వెళ్ళాక. మెట్లకున్న గ్రిల్ తలుపుకు తాళం వేసి, ఇంకొక వింగ్ లోకి వెళ్ళింది నీలవేణి. మొదట వింగ్ లోని ఒక బెడ్ రూము తనకు కేటాయించారు. ఇంకొకటి నాన్నకు, ఆంటీకు. చెల్లి, తమ్ముడు రూములు కాలేజీ స్టూడెంట్స్ రూముల్లానే వున్నాయి. చెరొక కంప్యూటర్, TV, music system. గోడలకు బాలివుడ్, హాలివుడ్ తారల మరియు క్రికెట్, టెన్నిస్ ప్లేయర్స్ ఫొటోలున్నాయి. ఏ ఒక్క రాజకీయనాయకుడి ఫొటో లేదు. Good. పాలిటిక్స్ అంటే ఒక చెత్త. ఈ రాజకీయాలవల్లనే కద గవర్నమెంటులో, రిజర్వేషన్ల ధర్మమా అంటూ న్యాయంగ వుద్యోగాలు రాక దేశం వదలి వెళ్తున్నారు చాలమంది.

స్వతంత్రం వచ్చిన 10 ఏళ్ళవరకు మాత్రమే ఈ రిజర్వేషన్స్ వుండాలని అంబేద్కర్ లాంటి వారు constitution లో పెడితే, నాయకులు తమ స్వార్థం కోసం పొడిగించటమేకాక, రిజర్వేషన్ల శాతంకూడ పెంచుకొంటూ పోతున్నందువల్ల చాలమంది ఇబ్బంది పడ్తున్నారు. ఇదేకాక ఆఫీసుల్లో ప్రమోషన్లలో కూడ ఇది పాటిస్తుంటే ఇక పనిలో ఎఫిషియెన్సీను ఎలా ఆశిస్తారు. కష్టపడి ప్రైవేట్ రంగంలో ఉద్యోగం వెతుక్కుంటుంటే అక్కడకూడ రిజర్వేషన్ కావాలని పోటీ! భగవంతుడా! ఇక ఈదేశం ఇంతేనా!.

పుట్టినప్పుడు అందరి బుర్రలూ ఒక్కటే. కష్టపడితేనే మెదడును సాన బట్టగలం. ఒక విద్యార్థికి 90 మార్కులు వస్తేగాని, కాలేజిలో సీటు రాదు. మరొకడికి 40-50 వస్తే చాలు. ఇదెక్కడి అన్యాయం! మెరిట్‌ను sacrifice చేయక ట్యూషన్స్ పెట్టించి, మెదడును సానబట్టి ఆ స్టాండర్డ్‌కు తేవాలేగాని, ఓట్లకోసం దేశం బాగును ఫణంగ పెట్టరాదు. అసలు ఆర్థిక స్తోమతను బట్టి వెనుక బడిన వారిని చూడాలేకాని, కులాల ప్రాతపదికమీద కాదు. I.P.S., I.A.S ఆఫీసర్లు, జగజీవనరాం, లాల్యూప్రసాద్ యాదవ్ లాంటి కోటీశ్వరుల కుటుంబాలు కూడ వెనుకబడిన తరగతివారి రిజర్వేషన్స్ కొట్టేస్తుంటే, ఇంతకన్నా హాస్యాస్పదం మరొకటి వుండదు. దేవుడే రక్షించాలి పేద ప్రజలను! రాజకీయాలవల్ల దెబ్బ తినే ప్రజలు ఇండియాలోనే ఎక్కువ అనుకోవచ్చు.

చెన్నయ్‌లో మూడువారాలు అవలీలగ గడచిపోయాయి నీలవేణికి. సైట్ సీయింగ్‌కు టూర్ బస్‌లలో వెళ్ళి, మహాబలిపురం లాంటి చారిత్రాత్మక స్థలాలు, తిరుపతిలాంటి పుణ్యస్థలాలేగాక చెన్నయ్ అంతా చూసింది. వారానికి ఒకటి రెండుమార్లు నడచివెళ్ళి పళ్ళు, కూరగాయలు తెచ్చింది. నందనం సిగ్నల్‌ను క్రాస్ చేసి, వెంకట నారాయణ రోడ్డులోని వేంకటేశ్వర ఆలయంలో ఓ 10 నిమిషాలు గడపి, సారంగపాణి స్ట్రీట్, మోతీలాల్ స్ట్రీట్ గుండా ఉస్మాన్ రోడ్ వెళ్తే అదొక విచిత్రమైన లోకం. సూది మొదలు, వజ్రాల నగలు, పట్టుచీరలు, ఫర్నిచర్ ఒకటేమిటి- అన్నీ దొరుకుతాయి ఇక్కడ. అన్నింటికన్నా పేవ్‌మెంట్ షాపులు చూడటం సరదాగవుంది నీలకు. ఇక రంగనాథన్ స్ట్రీట్ లోని జనం చెప్పనవసరం లేదు. ఇక్కడున్న షాపుల్లోనే ఎక్కువ సేల్స్ అవుతాయి. శరవణ స్టోరులో బట్టలు తప్ప ఇంటికి కావలిసిన అన్ని వస్తువులూ దొరుకుతాయి. ఈ వీధికి ఆఖరున వుంది మార్కెట్. అక్కడనే ఎలక్ట్రిక్ రైల్వే స్టేషన్ వుండటంవల్ల, వచ్చిపోయే జనాభాతో ఎప్పుడూ క్రిక్కిరిసి వుంటుంది. చాలమంది T నగర్ లో షాపింగ్ ఇష్టపడతారు.

అన్నీ కొనుక్కొని ఆటోలో ఇంటికి రావడం చక్కటి అనుభూతి. ఎక్కడికెళ్ళినా ఆటోలు చాలా సదుపాయంగ వున్నాయి. తను చూసిన మాల్స్‌లో బాగ నచ్చినది spencer's plaza. ఇక్కడవున్న మ్యూజిక్ వరల్డ్, ప్లానెట్ M లలో చాలా CD లు DVD లు కొన్నది. Subway లాంటివి Foodcourt లో వున్నాయిగాని, సౌత్ ఇండియన్ దోసె, ఇడ్లీ, బజ్జీలాంటివే తనకు ఇష్టం. అందుకే ఎప్పుడెళ్ళినా Sangeet కే వెళ్తుంది. ఇక్కడ దొరికే Pizza అంత రుచిగ అనిపించదు.

ఒకసారి బుక్ క్లబ్‌కు తీసికెళ్ళింది ఆంటీ. నెలలో రెండుమార్లు జరిగే ఈ క్లబ్ లో ఒక క్రొత్త పుస్తకం గురించి పెద్దలు చర్చిస్తారు. Author కూడా వుంటారు కాబట్టి ఆయన తన అనుభావాలను పంచుకొంటారు. సరిగ్గా సాయంత్రం కన్నెమర హోటల్ లోని Binny హాల్ లో 6 1/2 గంటలకు snacks, tea, coffee, biscuits ఇవ్వబడుతాయి. 7 నుండి 8 వరకు దేశవిదేశీయ రైటర్ల బుక్స్‌ను గురించి చర్చించాక, ఓ 20 నిమిషాలు ప్రశ్నోత్తరాలు వుంటాయి రచయితతో. సరిగ్గ 8.30 లోగ ముగిస్తుంది. ఈ రెండు గంటల ప్రోగ్రాం తనకెంతగానో నచ్చింది.

ఆంటీ ఫ్రెండు నెలకోమారు హోటల్ సవేరాలో జరిగే Dutchess club కు తీసికెళ్ళింది. ప్రతినెలా ఒక సెలెబ్రెటీ గెస్టు వుంటారు. తను వెళ్ళిన రోజు సంజనా కపూర్ వచ్చారు. చాల సింపిల్‌గ వుంది. థియేటర్ గురించి చక్కగ వివరించింది. అక్కడనే తను సుహాసిని, శివశంకరిలను చూసింది. మాలతీచందూర్ అనువదించిన నావెల్ చదవటంవల్ల శివశంకరి బాగ గుర్తు. మాలతీచందూర్ గారింటికి కూడ ఓరోజు తీసికెళ్ళింది ఆంటీ. చాల ఆప్యాయంగ, స్నేహపూర్వకంగా, ఎన్నోఏళ్ళుగ తెలిసినవారిలా తనగురించి, కెనడా గురించి ఎన్నో విషయాలు అడిగారు. నాన్న, ఆంటీ కూడా తన విషయాలేవీ అడగలేదు మరి. ఆవిడ కురిపించే అనురాగం వల్లనే కాబోలు అంతమంది గుండెల్లో

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

ఆవిడ నిలిచిపోయారు. ఆవిడ అక్క శారదాంబగారు, చందూర్ గారు కూడ ఎంతకాలంగానో పరిచయంవున్నవారిలాగ పలుకరించారు. ఇంటర్నెట్ ద్వారా చాలా సేవాసంఘాల గురించి తెలుసుకోవటమేగాక, వారు చేసే సేవలను దగ్గరుండి గమనించింది. పనిమనిషి అముదంకు ముగ్గురు ఆడపిల్లలు. భర్త ఆటో డ్రైవర్. కాని తెచ్చే డబ్బులో సగం త్రాగుడుకే వినియోగిస్తాడు. పైగా భార్యను అప్పుడప్పుడు కొడుతుంటాడు. అతన్ని నిలదీస్తే. ముగ్గురు ఆడపిల్లల చదువు సంధ్యలు, భవిషత్ ఏమిటో అని ఎప్పుడు బెంగ పడ్తుంది. ఇలాంటివారికి తనెలా సహాయపడగలదు?.

నాన్న, ఆంటీ, siblings తో సెలవు తీసుకొని, బాంబే మెయిల్ లో రాత్రి 10 గంటలకు బయలుదేరింది అమ్మను చూడటానికి. మరురోజు ప్రొద్దుటిపూట 8:30 గంటలకు గుంతకల్ చేరింది. ఇక్కడ మరో రైలు తీసుకొని గంట ప్రయాణం చేసి బళ్ళారి చేరాలి. ఈ పాసెంజర్ కోసం 2-3 గంటలు గుంతకల్ రైల్వేస్టేషన్ లోని వెయిటింగ్ రూములో గడపవలసి వచ్చింది. కెనడాలోని ప్రయాణానికి ఇక్కడకి ఎంత తేడా!

బళ్ళారి అంటే అందరికీ గుర్తుకొచ్చేది బళ్ళారి రాఘువ, స్వాతంత్ర్య యోధులను వుంచిన ఆలీపూర్ జైలు, బళ్ళారి వుల్లిగడ్డలు! ఓ మోస్తరుగ వుంది వూరు. భాషాపరంగ రాష్ట్రాలు విభజించబడక ముందే ఇక్కడ మెడికల్, ఇంజనీరింగు కాలేజీలు వున్నాయంటే ఈవూరి ప్రాముఖ్యమేమిటో తెలుసుకోవచ్చు. ఇక్కడ తెలుగు, కన్నడ, హిందీ భాషలు మాట్లాడుతారు. అమ్మావాళ్ళు గాంధీనగర్ లో ఇండిపెండెంట్ ఇంటిలో వుంటున్నారు. చక్కటి గార్డెన్, కాంపౌండ్ వున్న రెండస్తుల భవనం అది. ఇక్కడ కూడ అంతే! అమ్మ, అంకుల్ బాంక్ వుద్యోగాలకెళ్తే, చెల్లి మెడికల్, తమ్ముడు ఇంజనీరింగు కాలేజీలకు వెళ్తున్నారు. అంకుల్ కాస్త కలివిడిగ మాట్లాడారుకాని, అమ్మ ఏదో గిల్టీ ఫీలింగ్ వున్నట్టుగ అనిపించింది.

అంకుల్‌కు వరిపొలాలు వున్నాయట. బాగ వున్నవారిలా అనిపించింది వాళ్ళ లైఫ్ స్టయిల్ చూస్తే. సొసైటీలో మంచి పలుకుబడివుంది. గౌరవం వుంది. చిన్న వూరు కాబట్టి ఎక్కడికెళ్ళినా అందరూ తెలిసినవారే! ముఖ్యమైన క్లబ్స్‌కు తనను తీసికెళ్ళారు. తన ఫ్రెండు కూతురిగ పరిచయం చేసింది. అదే పట్నానికి, చిన్నవూర్లకి వున్న తేడా! నాన్న తనను కూతురుగ పరిచయం చేసినా ఎవరూ పట్టించుకోలేదు. కాని, చిన్నవూర్లలో చాలా ఆరాలు తీస్తారు.

బళ్ళారిలో నీలవేణి రెండువారాలు వుంది. బళ్ళారి జిల్లాలో వున్న Hospet, Hampi ల కెళ్ళింది రెండు రోజులు. తుంగభద్రనది మీద కట్టిన ఆనకట్ట వల్ల ఎన్నో ఎకరాల భూమి సాగవుతోంది. హంపీ గురించి ఎంత చెప్పినా సరిపోదు. కృష్ణదేవరాయలుగారి పరిపాలనలోని శిల్ప సౌదర్యం చెప్పనలవికాదు. అన్నింటికన్నా తనకు ఎక్కువగ నచ్చినది పద్మమహల్, రాతిరథం, సరిగమలు పలికే రాతి స్తంభాలు! ఎంత చూసినా తనివి తీరదు. ఆర్కిలాజికల్ డిపార్ట్‌మెంట్‌వారు ఇంకా త్రవ్వకాలు సాగిస్తున్నారు.

'మమ్మీ నేను రేపు వెళ్తున్నాను చెన్నయ్‌కు.'

'టికెట్ రిజర్వు చేసుకున్నావా?.'

'చెన్నయ్‌నుండి వచ్చేటప్పుడే return ticket రిజర్వు చేయించా.'

'సరే మరి అప్పుడప్పుడు వస్తూండు.'

హూ! కన్న తల్లి ప్రేమ ఇంతేనా?

'అంకుల్ వెళ్ళొస్తాను.'

'మంచిది. నీవున్న రోజులు చక్కగ గడిచాయి. నీ ధైర్యానికి, తెలివితేటలకు చాల సంతోషమమ్మా. ప్రతి ఆడపిల్లా నీలాగ ఇండిపెండెంట్‌గ వుంటే ఈ కాలానికి సరిపోతుంది. మాఅమ్మాయికూడ నీలాగ తయారవ్వాలనుకొంటున్నా. ఈ అంకుల్ ను మరిచిపోవద్దు.'

'ఎంతమాట. మీ jokes ను మరువగలనా!'

తిరిగి చెన్నయ్ వచ్చేసింది నీల. తన ఫ్యూచర్ ఏమిటి? కన్న తల్లి, తండ్రులకు తన బాధ్యత తీసుకోవాలని లేదనేది స్పష్టమయింది. ఇద్దరూ విడాకులు తీసుకొని, మరో సంసారాలు ఏర్పరుచుకొని సుఖంగ వుంటున్నారు. ఇద్దరూ తనను ఓ గెస్టులాగ చూసుకొన్నారేగాని, ఇంటిమనిషిగ అనుకోలేదు. ఇటువంటి మనస్తత్వమున్న వారితో తను సంబంధం ఎలా పెట్టుకోగలదు. తననొక స్నేహితురాలిలాగ కూడ చూడలేదు. ఈ half brothers & sisters కూడ అంటీ అంటనట్లుగ వున్నారు. వీరితో తను పరాయిదానిలాగానే మసులుకొంది. తన భవిష్యత్ గురించి discuss చేయాలని ఎంతగానో ఊహించి, ఆశించింది. ఏమాత్రమూ chance ఇవ్వలేదు. తమ కష్టసుఖాలను తనతో పంచుకోలేదు. తనకు వున్నది రెండే options. హైదరాబాదులో వుండి, ఉద్యోగం సంపాదించి గీతాభవనంలోలాగ నలుగురికి సహాయపడాలా? అముదం లాంటి పనివారి పిల్లలను చేరదీసి, వారికి చదువు చెప్పించి, తీర్చి దిద్దాలి. దీనికోసం పెద్దగ ప్రయిత్నించాలి. నలుగురిని కూడగట్టుకోగల స్తోమత తనకువుంది. కాని, చాలసమయం పట్టవచ్చు. ఈ తాపత్రాలేమీ లేకుండా హాయిగ కెనడావెళ్ళి, తన మామూలు పనులు చేసుకోవాలా? లేదా తనకు జీవితాన్నిచ్చిన కెనడాను చేరుకోవాలా? తన కర్తవ్యం ఏమిటి? దేవుడా! నీవే ఓ నిర్ణయాన్ని ఆదేశించు!

*****

# అద్వైత మకరందం

- చింతపల్లి గిరిజాశంకర్, Temple, Texas

తన్నెరుంగనివాడు తాను తానైయుండు
తన్నెరుంగువాడు తానె తాను
తనువు లేనివాడు తానె తానౌ సుమ్ము
విశ్వదాభిరామ వినుర వేమ.

అది యొక వైభవోజ్వల సుందర బృందావనం. వేనవేల పూలచెట్లనందనవనం. నగరాలకీ, నాగరతకీ, మానవుడు సృష్టించిన మారణహోమానికీ అల్లంత దూరాన ప్రశాంతతలో వెల్లివిరిసిన వుద్యానవనం. మల్లి, చామంతి, మందార, సంపెంగ, సన్నజాజి, గులాబి ఇత్యాది వందవేల పూలచెట్ల సుందరవనం. అనేక పూల చెట్లే కాకుండా లెక్కలేని రకరకాల మొక్కలు, భూజాలకి ఆలవాలమైన ఆనందనిలయం. మానవుడు చేయి జేసుకుని యంత్ర తంత్రాలతో యింకా ధ్వంసం చేయని చింతలేని, అంతులేని ప్రకృతి రమణీయం. అక్కడి సెలయేళ్ళ ఝునం ఝునన ఝరీ ప్రవాహ మృదంగ విన్యాసాలకి, పురివిప్పి నెమళ్ళు చేసే నృత్య భంగిమలు, అమరావతీ నగర అచ్చరల నాట్య ప్రదర్శనలకతీతం. అక్కడి మందమలయ మారుత వింజామరవీవనలకు తలలూపి చెట్లుపాడే ఈలపాటలూ, పక్షుల కలకలారావాలు, క్రిమికీటకాల కిలకిలారావాలు... యక్షగాన గంధర్వ గాన సమ్మేళనలు. ప్రకృతిమాత నఖశిఖ పర్యంతం అనంత సంతసంతో ఆలాపించిన అమర సంగీతం. అక్కడి వాతావరణం ఎంత ఆహ్లాదకరంగా వుందంటే ప్రతీప్రాణీ అయిహిక బంధాలు తెగతెంపులు చేసుకుని ఆముష్మిక సాంగత్య సమాధికి తహతహలాడుతుంది.

ద్వాపర యుగం నాటి బృందావనంతో తులతూగే ఆప్రశాంత నందనవనంలో మన కథకి రెండే ముఖ్య పాత్రలు. ఒత్తుగా అందంగా తీర్చిదిద్దిన అవయవ సౌందర్యంతో విరాజిల్లే ఒక ముద్దమందార చెట్టు... ఆమందార చెట్టుకి విరబూసిన మందార పూల మకరందాన్ని నిత్యమూ వచ్చి ఆస్వాదించే సీతాకోకచిలక.

ఆ సీతాకోకచిలక ఏరోజు ప్రొద్దున్న, సాయంత్రం ఆమందార చెట్టుకే వస్తుంది సంపర్కంకోసం. ఆచెట్టు కూడా ఇంకెవరొచ్చినా విదిలించి కొట్టి, అప్పుడే వికసించిన సరికొత్త మందార పువ్వుని సమర్పించి అందులోని మకరందాన్ని ఆసీతాకోక చిలక్కి నైవేద్యంగా యిస్తుంది. ఆచిలుక కూడా యింకో గూటికి (కూటికి) వెళ్ళదు వాళ్ళది ఆజన్మ సాంగత్యం వాళ్ళస్నేహానికి ఉపమానం ప్రకృతీ పురుషుల అవినాభావసంబంధం.

ఆరోజు పౌర్ణమి. రోజూకన్నా పెందళాడే పక్షులన్నీ గూళ్ళకి చేరుకున్నాయి. చాలా హడావుడి చేస్తున్నాయి. రోజూ కన్నా పదిరెట్లు కలకలారావాలు చేస్తున్నాయి, కేరింతలు కొడుతున్నాయి. "ఇవ్వాళ చుట్టాలొచ్చారు కాబోలు! ఇంతసందడి. లేకపోతే ఏ పక్షో పుట్టి న రోజు జరుపుకుంటున్నదేమో" అని నవ్వుకుంది మందార చెట్టు.

మందారం నిండుపున్నమి వెన్నెల్లో వెన్నెల జల్లులో స్నానమాడి తుహిన కణాలు రెమ్మల మీద తళతళ మెరుస్తుంటే ముత్యాలతో తలంటి పోసుకుని యింకా తల పూర్తిగా తుడుచుకోని స్నిగ్ధసుకుమారిలా వుంది. నీలిరంగు చీరె కట్టుకుని మందార సిందూరంతో తలలో మందార పువ్వుతో జగన్మోహన కరంగా వుంది. ఎందుకంటే ఆరోజు సీతాకోకచిలుక పుట్టినరోజు. చంద్రుని అమృతపు జల్లుకి తన మకరందపుజల్లు మేళవించి ఆరోజు అత్యంత మధుకరమైన మధుపం తయారు చేసింది. కాని ఎందుకనో తన నేస్తం యింకా రాలేదు. ఈరోజు. గంటలు గడిచి పోయాయి. ఆశనిరాశ అయిపోతున్నది. ఇంక రాదని కృంగి కృశించి వాసివాడి పోయేముందు.... అదుగో కనపడింది సీతమ్మ తల్లి. వెంటనే హృదయం పులకరించింది పువ్వులు ఉవ్వెత్తున వికసించాయి.

సీతాకోకచిలుక నెమ్మదిగా దిగింది. మొహంలో నిస్త్రాణ కనిపిస్తున్నది. ఆవురావురుమని ఆకలి కనబట్టంలేదు. "ఆకలి లేదా? జ్వరమేమో" అడిగింది మందారం. "అదేమీ కాదని" చెప్పింది చిలకమ్మ. "ఇంకెక్కడైనా తిని వచ్చావా?" ఈర్ష్య పడింది మందారం. "అబ్బే లేదు" అంది చిలక.

మం: అయితే రామరి. ఈ అమృతం నీకోసం గా చేసాను.

చి: నాకు ఈతిండి మీద ఈ అమృతం మీద విరక్తి కలిగింది.

మం: ఇంకెవర్నైనా మరిగేవా? (కోపంగా అడిగింది)

చి: అదేం కాదు. నేనింక యిక్కడకు రాను. నామనస్సు తిండి తిప్పల మీద ఆశక్తి చూపడంలేదు. బుద్ధి, మనస్సు ఇది కాదు నీజీవిత పరమార్థం అని .. పదే పదే చెబుతున్నాయి.

మం: ఐతే ఏం చేద్దామనుకుంటున్నావు?

చి: (ఆకాశం వేపు చూస్తూ) అక్కడికి వెళ్ళిపోతాను.

మం: (వికటంగా) వైకుంఠానికా?

చి: కాదు. ఇం కా పైకి.

మం: ఏలోకానికి పోయినా యిటువంటి మధుర మకరందం దొరకదు తెలుసా?

చి: ఫలానా లోకమని కాదు.

మం: నన్ను విడచి పెట్టి వెళ్ళి పోతావా ? నిన్ను చిన్నప్పట్నుంచి మకరందం పోసి పెంచాను. నువ్వు చిన్నప్పుడు ఎంత అనాకారిగా వుండే దానివో తెలుసా (larva)? నీకు నాసర్వస్వం ధార పోసి ఇంత అందంగా తయారు చేశాను. నన్ను విడిచి వెళ్ళిపోతే అక్కడ ఆకాశంలో నీ ముఖం చూసే వాళ్ళెవరూ లేరు..... నిష్ఠూరమాడింది మందారం.

చి: నీకెలా చెప్పేది. నన్నెవరూ చూడనక్కరలేదు. నన్ను నేను తెలుసుకున్నాను. ద్వాపరయుగంలో కృష్ణుడు తన స్నేహితుడు ఉద్ధవుడితో ఏమి చెప్పాడో తెలుసా?

This page is sponsored by Livingston Pediatrics

మం: ఏం చెప్పాడేమిటి అంది వెటకారంగా.

చి: కృష్ణ నిర్యాణానికి ముందు, ఉద్ధవుడు కృష్ణుణ్ణడిగాడు "నీతో పాటు గరుత్మంతుడిపైఎక్కి నేనుగూడా వైకుంఠం వస్తాను అని". అప్పుడు కృష్ణుడు చెప్పేడు. "నేను వెళ్ళే లోకానికి గరుత్మంతుడు కాదు, లక్ష్మీదేవి కాదు - ఎవరూ రాలేరు. నాలోకం అంటే నాలుగు గోడల మధ్య వుండేది కాదు. అనంత కోటి బ్రహ్మాండాన్ని ఆవరించి, ఆవిర్భవించి అణుపరమాణువులకన్నా సూక్ష్మమై అందరిలో నేనుండి, నేనందరిలో వుండే కర్మేంద్రియ అగోచరమైన అనుభూతి లోకం అది. దానినే మన అద్వైత వేదాంతులు బ్రహ్మం, ఈశ్వరం, "Consciousness " అని పేర్లు పెట్టారు. అది స్వపర భేదాతీతమైన అనుభూతి. తత్వమసి.

మందారానికిదంతా పిచ్చి ప్రేలాపనలా తోచింది. "బ్రహ్మాస్త్రం" ప్రయోగించింది. "నువ్వెళ్ళి పోతే నేనేమై పోతాను." అని కొమ్మకొమ్మకీ రెమ్మరెమ్మకీ తుహినకణాలు కంటి నీరులా కరిగించి ఏడ్చింది.

సీతాకోక చలించలేదు. "నాగురించి నేను తెలుసుకున్నాను. నేనింక యిక్కడ యిలా వుండలేను. నాయింటికి వెళ్ళిపోయే సమయం వచ్చింది." అని అంటూంటే సీతాకోక చిలుక లోని అత్యంత రమణీయమైన రంగులన్నీ క్రమేణా కరిగి పోయి మాయమైపోయినవి. తెల్లని వెలుగు నిల్చింది. ఆవెలుగు ఇంతింతై, ఇంకా అంతై, అనంతమై, అద్భుతమై, అవ్యయమై, అచ్యుతమై, అనూహ్యమై, సూక్ష్మమై, అణువై, పరమాణువై, ఆవనంలోని సర్వచరాచర జీవరాసుల అంతర్భాగమై, అగమ్యగోచరమై అదృశ్యమై పోయింది.

పూర్ణమిదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణము దచ్యుతే
పూర్ణశ్య పూర్ణమాదాయ పూర్ణమే వావశిష్యతే

కలువల జేరెను కన్నుల కాంతులు
మేలిమి జేరెను మేలి పసల్
దిక్కుల కేగెను రెక్కల సొబగులు
శివుడిని జేరెను చిలకమ్మ.

సీతాకోకచిలుక సీతాకోకచిలుకగా చనిపోయింది.
ఘటాకాశం మహాకాశంలో కలిసిపోయింది.
ప్రకృతి పురుషుడిలో కరిగిపోయింది.
జీవాత్మ పరమాత్మలో అయిక్యమైపోయింది.

Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla espanol, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

## General & Cosmetic Dentist

# DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

| | |
|---|---|
| **Digital Radiography:** | Fast & Safe X-rays With Less Radiation |
| **Preventative Care:** | *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment* |
| **Oral Surgery:** | Surgical & Non-Surgical Extractions |
| **Endodontic Therapy:** | *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy* |
| **Periodontal Therapy:** | Soft Tissue Management with Prodentec Ultrasound Scalers |
| **Prosthetic Dentistry:** | Metal Free Partials, Complete Dentures & Night Guards |
| **Cosmetic Dentistry:** | *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges* |

- Affordable Quality Dental Care For Entire Family
- Special Courtesy For Patients Without Insurance
- Gentle Care for Sensitive Patients
- Personalized Care for All Ages
- Most Insurance Plans Accepted
- Senior Citizens Discount

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

# పోయేకాలం

- యేలూరిపాటి ఆంజనేయశర్మ

మట్టి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం ఇవి పంచభూతాలు (Basic Elements). అవి ఆకాశం-గాలి-అగ్ని-నీరు-మట్టి ఈ క్రమంలో ఏర్పడ్డాయని మనం అనుకున్నాం. శబ్దం ఆకాశం యొక్క గుణం. శబ్దాన్నిబట్టి ఆకాశాన్ని గుర్తిస్తాం. శబ్దాన్ని చెవితో వింటాం. కడుపులో ఉన్నప్పుడే మనకబ్బే మొదటి శక్తి శబ్దగ్రహణశక్తి. ఎక్కువసార్లు విన్న సమీపంగా వున్న తల్లి కంఠాన్ని మొదట గుర్తిస్తుంది శిశువు. తరువాత తండ్రి-అన్న-అక్క-అత్త-తాత-మన-తన అందరూను.

ఆకాశంనుండి పుట్టిన వాయువుని స్పర్శద్వారా (చర్మంతో) గుర్తిస్తాం. వాయుగమన శబ్దాన్ని చెవితో వింటాం కూడా. తరువాత పుట్టిన అగ్ని ఫెళఫెళారావములను వింటాం, అగ్నిని ముట్టుకుంటాం (కాలుతుందనేది వేరే సంగతి) కంటితో చూస్తాంకూడా. తరువాతిదైన నీటి ప్రవాహవేగ శబ్దాలను వింటాం. నీటిని తాకగలం, తాగగలంకూడా. కనబడుతుంది కూడా. ఆఖరుదైన మట్టి విరిగిన చప్పుడును వింటాం. నేలను తాకగలం, కనగలం, తినగలం, వాసన చూడగలంకూడా.

ఇలా ఐదు జ్ఞానేంద్రియాలు (sense organs) తో ఐదు మహా భూతాలను క్రమంగా గుర్తిస్తాం. అదే క్రమంలో ఇంద్రియజ్ఞానము మనకు లభిస్తుంది. దానికి వ్యతిరేక క్రమలో ఇంద్రియాలను కోల్పోతాం మరణకాలంలో. 1-5 లో వెనెక్కి తిరిగిపోయేటప్పుడు 5, 1గా మారుతుంది. 1, 5గా అవుతుంది.

అవసానకాలంలో మనిషి మొదట వాసనను కోల్పోతాడు. పక్కమీదే అన్నీ అయిపోతున్నా, సేవలు చేసేవారు ముక్కుమూసుకున్నా, తాను గుర్తించలేడు. తరువాత కొల్పోయేది రుచిని . గొంతులో ఏంపోసినా రుచి పచీ లేకుండానే గుటుక్కు మనిపిస్తాడు (చివరికి గుటుక్కుమంటాడు). రుచి తరువాత కోల్పోయేది చూపును. ఆఖరి చూపులకొచ్చిన బంధువులు "నేనెవర్ని?" అంటూ ముఖంలో ముఖం పెట్టి అడిగినా వెర్రిచూపే సమాధానం. తరువాత కోల్పోయేది స్పర్శను. చీమలు పాకినా, దోమలు పీకినా తెలియదు. పుండ్లు పడిపోతున్నా అంతే. ఆఖరున పోయేది వినికిడి. ఇంతవరుకూ పక్కన చేరిన అందరు "ఇక అయిపోయాడు, లాభంలేదు, వెర్రిచూపు పడిపోయింది, వాళ్ళకి కబురు చేసారా?, ఆఖరిచూపులన్నా దక్కుతాయోలేదో" లాటి మాటలంటుంటే అంతో యింతో వినబడి అర్ధమయినా జవాబివ్వలేని పరిస్థితి. ఆ మాటలతో ఉన్న కాసిని ప్రాణాలు ముందుగానే పోయే దుస్థితి. చెవిలో "నారాయణా-నారాయణా" అనిపిస్తారు కొడుకుచేత. అవి వినబడి "ఊ" అంటాడేమో అని ఆశ. ఆఖరుని కళేబరాన్ని వదిలేటప్పుడు ఏ స్మరణతో ఉంటాడో, మరు జన్మలో అది పొందుతాడని గీతతో సహా అనేకం చెబుతున్నాయి. నారాయణ శబ్దశ్రవణంతో మోక్షం మన ఆకాంక్ష అన్నమాట.

శవాన్ని తీసుకుపోయేటప్పుడు పొలిమేరల్లో మూడుసార్లు దింపి చుట్టూ తిరుగుతూ కర్త (తొడపై చరుచుకొంటూ, మేకుతో నేలపై గీస్తూ) చప్పుడు చేస్తాడు. ఆ చప్పుడుకు లేస్తాడేమో అని ఆశ. అదే దింపుడు కళ్ళం ఆశ. తొడలు చరుచుకోవద్దని, ఇనుపముక్కలతో నేలపై గీతలు గీయొద్దని అనేవారు పెద్దలు, అవి అశుభసూచకాలు కనుక. తొడ చరిచి ప్రతిజ్ఞలు చేయటం చంపుతానని బెదరింపన్నమాట. (సంగీత కచేరిలోతాళం దీనికి మినహాయింపు - మోకాలి దగ్గరగానో కొంచెంకుడిపక్కకో తాళం పడటంలో తేడా ఉండిఉండవచ్చు).

శబ్దగ్రహణశక్తి పోతే మొత్తం పోయినట్లే. ఒక్కొక్కటిగా ఇంద్రియాలు రావటం పుట్టుక ఐతే - పోవటం మరణమన్నమాట. మృత్యువు సహజం. మృత్యువు గల లోకం కనుకనే దీనికి మర్త్యలోకమని పేరు. "అనివార్యమైనది మృత్యువు" అనేదొక్కటే మనిషికి తెలిసిన ఏకైక సత్యం. కనుక ఆ సత్యాన్ని గుర్తుంచుకొంటూ "గృహేత ఇవకేశేషుమృత్యునా ధర్మమాచరేత" మృత్యువు జుట్టు పట్టుకొంది, ఏ క్షణమైనా లాక్కుపోతుంది, అన్న భావనతో ధర్మాన్ని ఆచరించాలి. ధర్మాచరణమే అవశ్యకర్తవ్యం.

# మెఋపులు: "బ్రహ్మ సూత్రములు"

- వేమూరి వేంకట రామనాధం

ఈ మెఋపు ఒక విధంగా చిరపరిచితమైన మెఋపుల తీరుకు కొంత భిన్నంగా పాఠకులకు తోచవచ్చును. మనకు గల ఆధ్యాత్మిక గ్రంథాలలో "బ్రహ్మ సూత్రములు" అన్న పేరున ఇటీవల ఒక గ్రంథం వెలువడింది. కర్త ఆచార్య ఖరిడేహోల్ వేంకటరావు. ఇది ఆవిష్కరించ వలసిన అవకాశం - కాదు అదృష్టం - నాకిటీవల కలిగింది. ఆకారణంగా ఈవిషయం పై కొంత మథనం జరిగింది నామనసులో.

ఇలాంటి గ్రంథం చదివేప్పుడు దానిని సవ్యంగా అవగాహన చేసికొన టానికి ఆధ్యాత్మిక వాతావరణానికి తగునంతగా దగ్గఋతనం కావాలి, నిజమే.. అంతకన్న ముఖ్యమయిన చుక్కాని "అంతరాత్మ". ఈధైర్యం తోనే నేనీ మాటలు నాలుగు రూపొందిస్తున్నాను.

"బ్రహ్మ"అనగా ఎవరికి తోచిన -ఎవరి ప్రజ్ఞకు, పాండిత్యానికి సాధ్యమైన -అంతరార్థం వారు చెప్పుకొనగలరు.. నిజానికి బ్రహ్మను గూర్చి వ్రాసిన గ్రంథంలోని ఒక ముఖ్య సందేశం -అలిఖితంగా నైనా - ఇదే

మన వాడుకలో "బ్రహ్మ"అన్న పదం ఎన్ని భిన్న సందర్భా లలో మనం ఉపయోగిస్తామో గుర్తు చేసికొనండి. ఏదైనా అత్యుదాత్త మైన విషయం - అందఋకు తోడనే తెలియనిది - "బ్రహ్మ రహస్యం" అంటాం. ఎవరైనా ఒక విషయానికి విడువకుండా పట్టువడి యుంటే, వానిది "బ్రహ్మ పట్టు" అనడం సాధారణమే. చెవుడు ఎక్కువగా ఉంటే "బ్రహ్మ చెవుడు" అని కూడ చమత్కరిస్తాం. చివరకు "బ్రహ్మ వ్రాత" అన్న పద ప్రయోగం చూడండి. అది యెందుకు జరిగిందో యేమో, అదికేవలం మానుషేతరసంకల్పం అన్నభావం ఇందులో ఇమిడి యున్నది.

"బ్రహ్మ సూత్రములు" చాల విశాల అర్థములకు గని వంటి పదము. ఇది అంగీకరించటానికి ఒక చిన్న విషయం తోడుపడుతుంది.

ఈ పదానికి పర్యాయపదాలలో ముఖ్యమయినవి గమనిస్తే ఇది తేటతెల్ల మవుతుంది. ఒకటి "వేదాంత సూత్రములు" అను శబ్దం; మఋొకటి "యుక్తి సూత్రములు" అన్న పదం. వీటిలో ఏది యైనా సులభమైనది కానిదే "బ్రహ్మసూత్రములు" మానవ జీవితపథానికి ఆదర్శము, మార్గము సూచించగల శబ్దకోశములుగా మనం పరిగణించవచ్చును.

ఇందలి అంతరార్థం ఏమా అని ఎవరు ఎంత పాండితీ ప్రకర్షతో చెప్పినా, ఎవరు ఎంతవైజ్ఞానిక విస్తృతితో ఆపలుకులకు ఆనందించినా, చిట్టచివరకు "బ్రహ్మసూత్రములు" అనునవి "బ్రహ్మ" అను వస్తువును లేక అభిప్రాయామును ఎవరు ఏ విధముగా ఎంతలోతుగా స్వంతము చేసికొందురో, అన్నదే ప్రధాన విషయం. ఇతరులకు ఉపన్యసించుటకు కాదు, తన స్వానుభవములో దానికి పట్టము కట్టుటకు, అన్నదే ప్రధాన విషయము. ఒక ఉదాహరణ ఇక్కడ ఫలవంతం అనుకుంటాను. "అలంకారముల"ను గుఋించిన శిక్షకగ్రంథం ఎంతో విలువగలదే, కాని వాటిలోతును ఉపయోగం లోని చమత్కారాలను, పూర్తిగా నెమరువేయ వలెనంటే, అది గ్రహించగల మనస్థితి సమగ్రంగా ఉండాలి.

ఈగ్రహింపునకు ఆగ్రంథం ఒక దివిటీ వలె ఉపయోగ పడుతుంది. కాని ఆదివిటీలో ప్రధానమైనది "వెలుగు", ఇది మన మనస్థితిని పోలినది. బ్రహ్మ సూత్రములను అవగాహన చేసికొనే సందర్భంలో ఈ అవగాహనానుభవానికి ఎవరికి వారే బాధ్యులు. ఆప్రయత్నంలో ఒక దివిటీవలె పనిచేస్తుంది శ్రీ ఖండేహోల్ వేంకటరావు వ్రాసిన "బ్రహ్మసూత్రములు" అన్న గ్రంథం. ఈ పుస్తకం ఇటీవలనే - హైదరాబాదులో ప్రచురింప బడింది.

ఈ సందర్భంలో మన స్వంతస్పందనకు గల ప్రాముఖ్యం వక్కాణించటానికి ఒక విషయం సమర్పిస్తాను. శ్రీ అన్నమాచార్యులు అన్నాడు "ఎంత మాత్రముగా ఎవ్వరు తలచిన, అంత మాత్రమే నీవు" అని, భగవంతుని అస్థిత్వస్వరూపాలను గురించి కీర్తనలోని వివిధ పాదాలలో "శాక్తేయులు" మొదలగు వివిధ భావసంయతులను పేర్కొన్నాడు కూడ. కాని వివిధంగా కనబడిన అన్ని భావాలలోను ఒక విధమైన ఆధ్యాత్మిక ఐక్యం ఉన్నది. ఆభావమే "దేవుడ"న్న వివిధస్వరూపచింతనలోని సాధారణ విశేషం.

అలాగే తలపులో, ప్రవర్తనలో ఆధ్యాత్మిక సౌశీల్యము జోడించి, వివరాలు ఏవివిధరీతులలో జొనిపినా ఫరవాలేదు; కోట్లకొలదిగా ఉన్న మానవులలో ఇది తప్పదు. కాని వాటి అన్నిటిలోను పవిత్రమైన, ఆధ్యాత్మికమైన, భగవదనుమతమైన "సూత్రం" ఉంటుంది. దాని వివరణమే - ఒక రకంగా - ఈ "బ్రహ్మసూత్రములు".

పైన పేర్కొన్న "బ్రహ్మసూత్రములు" గ్రంథము వ్రాసిన శ్రీవేంకటరావు అన్నట్లు, "బ్రహ్మ శబ్దవాచ్యములైన వేదములు నిర్ణయరూపములు. పరబ్రహ్మ స్వరూప నిర్ణాయకములగుటచే బ్రహ్మసూత్రములుగా పిలువ బడుచున్నవి.

వీటి ప్రధాన ప్రాముఖ్యమేమనగా, ఆ గ్రంధకర్త అన్నట్లు, "వేదములలో పరతత్త్వమును బోధించునవి ఉపనిషత్తులు (శ్రుతులు) కాగా ఆ శ్రుతుల అర్థమును నిర్ణయించునవి బ్రహ్మ సూత్రములు."

మన త్రిమూర్తులలో మొదటి వాడుగా - సృష్టికర్తగా - పేరొందిన బ్రహ్మను గూర్చిన రచనలు తక్కువ. ఆలోటు ఈ "బ్రహ్మ సూత్రము" లని పేరు పెట్టబడిన ఈ సమగ్ర రచనకొంతగా తీర్చుతుంది. బ్రహ్మ తరపున శ్రీ వేంకటరావుకు అభినందనలు.

సూక్ష్మముగా, "బ్రహ్మసూత్రములు" భగవంతుని - విష్ణువు - స్వరూప నిర్ణయమును విపులముగా వివరిస్తాయి. నిజానికి, "బ్రహ్మ" అన్న పదం "విష్ణువు" అర్థంలో చెప్ప బడుట చేత, ఈ సూత్రాలను "విష్ణు సూత్రములు" అని కూడ అంటారు. ఈ విషయం శ్రీవేంకటరావే తెలిపారు.

సమాపనగా ఒక వాక్యం వ్రాస్తాను. ఆధ్యాత్మిక చింతనగల వారికి భగవంతుని గూర్చిన భావనావళిని సూత్రప్రాయంగా నిరూపించినవీ "బ్రహ్మసూత్రములు" మానవునకు ధ్యేయమైనది ఇలాంటి సూత్రములను గమనించి, అందలి తత్త్వం అర్థం చేసికొని, అన్నిటికన్న ప్రధానంగా భగవత్ స్వరూపాన్ని మనస్సులో నిలబెట్టుకొనటం.

**(You may contact Dr. P.S. Rao at psrao4@aol.com for a copy of the book. -- Editor)**

**Entries to 2006 Sankranti Rangoli Competitions. Sorry most names are missing. Participants: Please email your name with Rangoli number to Bhavaraju@optonline.net for inclusion in next issue.**


1


2


3



4


5


6


7

# సంస్మరణం

- బి.వి.యస్.యస్. లక్ష్మి, విశాఖపట్టణం

పడవలా ఉన్న ఆ కారు వెళ్ళేందుకు జాగాలేని కారణంగా ఆగిపోయింది. చాలా ఇరుకుగా, మురికిగా ఉన్నవాడ అది. మనిషి దరిద్రాన్ని కూడా మామూలు జీవిత పరిణామంగా తీసుకోగలిగే మానసిక దారుఢ్యం ఉన్నవాళ్ళు తప్ప లేనివాళ్ళు ఆ ప్రాంతంలో ఉండలేరు. కారును చూసి చుట్టుపక్కల జనమంతా చేరుతున్నారు. బీదరికానికి అది ప్రతీక. నీటుగా డ్రెస్ చేసుకున్న మనిషి రాని చోటది. నాగరికంగా బ్రతికే మనుషులు చూడటానికి ఇష్టపడనిది. కారు ఆగగానే డ్రయివర్ దిగి డోర్ తీసి పట్టుకున్నాడు. అవునుమరి! అందులో ఉన్నది నేటి గాన సామ్రాజ్యాన్ని అవరోధాలు లేకుండా ఏలుతున్న సిద్ధార్థ. అతను అచ్చెరువుతో చూస్తున్నాడు ఆ ప్రాంతాన్ని. "దిగండి సార్" సెక్రటరీ మూర్తి పిలుపుతో ఆలోచనలు ఆపి దిగాడు.

"మీకు కరెక్టుగా తెలుసా? నిజంగా ఆవిడ ఈ లొకాలిటీలో ఉంటున్నారా? ఇలాంటి చోట" చుట్టూ చెయ్యి చూపిస్తూ ఆశ్చర్యంగా ప్రశ్నించాడు. "నిజమే, ఇక్కడే ఉంటున్నారు" నిట్టూరుస్తూ అన్నాడు మూర్తి. "ఆయన ఫీల్డ్‌లో ఉన్నప్పుడు జాగ్రత్త పడలేకపోయారండి. మరీ మెతక మనిషి. ఎవరేది చెపితే అది నమ్మేసే పసిపిల్లవాడి మనస్తత్వం. అలాగే ఎవరేం చెపితే అది చేసి ఈ స్థితికి వచ్చారు" నడుస్తూ మాట్లాడుతున్నాడు. ఒక పాత పెంకుటింటి ముందు ఆగాడు మూర్తి. జేబులోంచి అడ్రస్సుతీసి చూసుకుని నిర్ధారించుకున్నాక తలుపు కొట్టాడు. కొంతసేపు జవాబు రాలేదు. "అతనికి సెక్రటరీగా మీరే చేసేవారా?" సిద్ధార్థ ప్రశ్న . "అవును" తల ఊపుతూ అన్నాడు మూర్తి. ఇంతలో ఒకావిడ వచ్చి తలుపుతీసి "ఎవరు కావాలండీ" అంటూ మూర్తిని చూసి ఆగి 'లోపలికి రండి' అంది. కూర్చోండి మంచం చూపిస్తూ అంది ఆవిడ. అంచుమీద కూర్చున్నారు మూర్తి, సిద్ధార్థ. ఉన్నంతలో మర్యాదగా ఒకప్పుడు బాగా బతికిన వాళ్ళే అని తెలియచేస్తున్నట్టుగా ఉంది ఇల్లు. "మంచినీళ్ళు కావాలా" మర్యాదగా అడిగింది. "వద్దండీ. వీరు మీతో మాట్లాడదామని వచ్చారు. ఈయన సిద్ధార్థ. ఈవిడ పార్వతిగారు. రఘురాంగారి భార్య. ఆమె కూడా మంచి గాయని." పరస్పరం పరిచయం చేశాడు మూర్తి. "నమస్కారమండీ." "నమస్తే. మీరు నాతో ఏం మాట్లాడతారు. ఏ విషయం గురించి?" కంగారుగా అడిగినా చికాకు కూడా ధ్వనించింది.

"సాయంత్రం కళాభవన్‌లో రఘురాంగారి సంస్మరణ ఉత్సవం జరుగుతోంది. ఆ ఉత్సవానికి మిమ్మల్ని ఆహ్వానిద్దామని వచ్చాం. చాలామంది గాయకులు వస్తారు."

సిద్ధార్థ చెపుతున్నాడు. "తప్పకుండా వస్తాను."

"మేము వస్తామమ్మా" లేచారు. "ఉండండి" లేవబోతూ అంది పార్వతి. "వద్దమ్మా మాకోసం ఏమీ శ్రమ పడకండి. సాయంత్రం వీలయితే కారు పంపిస్తాను. లేకపోతే ఆరుగంటలకల్లా కళాభవన్‌కి రండి! మేం వెళతాం! నమస్కారం." సిద్ధార్థ లేచాడు. పదడుగులు వేశాక "అరే, ఇప్పుడే వస్తాను నడుస్తూ ఉండండి." లోపలికి వెళ్ళాడు. ఆమె అలాగే చలనం లేనట్లుగా కూర్చుంది. జాలిగా అనిపించింది మూర్తికి. "అమ్మా! ఖర్చులకుంటాయి ఉంచండి." కొంత డబ్బుతీసి ఆమెకిచ్చాడు మూర్తి. గురువుగారి సన్నిధిగా భావించి రండి సాయంత్రం మానవద్దు." వెళ్ళిపోయాడు మూర్తి. ఆ డబ్బు తీసుకుందికి అభిమానంగా అనిపించినా గత్యంతరంలేదు. సాయంత్రం ఉత్సవంకి చీరకూడ మంచిది లేదు. సాయంత్రం అయింది. కారు రాదు. ఆ విషయం పార్వతికి తెలుసు. టైము చూసుకొని బయలుదేరింది. రిక్షా కట్టించుకొని కళాభవన్‌కి వెళ్ళింది. రిక్షాదిగి వెళ్ళి పాస్ చూపించింది గేట్ మాన్‌కి. అడ్డమైన వాళ్ళకీ 'ఎ' పాస్ లే! పాస్ చింపుతూ గొణుక్కొంటున్నాడు. చివుక్కుమంది మనసు. ఒకనాడు ఇదే కళాభవన్‌కి అతనితో వచ్చినప్పుడు ఎంత మర్యాద జరిగింది తనకి. నిశ్శబ్దంగా తలదించుకొని పాస్ తీసుకొంటున్న పార్వతి ముఖం చూశాక కానీ తన తప్పు అర్థం కాలేదతనికి. మనసులో అలజడి తగ్గడంకి రుమాలు తీసి గట్టిగా ముఖం తుడుచుకున్నాడు. "ఇలా వెళ్ళండమ్మా. అక్కడ గేటు దగ్గర ఈ ముక్క చూపించండి." అతని మాట పూర్తవనేలేదు. జనం ఉప్పెనలా వచ్చి పడిపోయారు. ఆ ప్రవాహాన్ని ఆపడం పోలీసుల తరం కావడం లేదు. పెద్ద వయస్సు, పసి వయస్సులు వాళ్ళు నిల్రదొక్కుకోలేక పడిపోతున్నారు. వాళ్ళని తీయలేక, మానలేక సతమత మవుతున్నారు మధ్యవాళ్ళు. ఇంక ఆ జనాన్ని కంట్రోల్ చెయ్యడానికి ఒకటే మార్గం తోచింది పోలీసులకి. రోడ్డుమీది ఇసుక తీసి జనంలోకి విసరడం ప్రారంభించారు. ఆ ప్రాంతం గగ్గోలుగా ఉంది. ఇంతలో ఎందుకో అటు వచ్చిన మూర్తి 'అరే! పార్వతిగారు' అంటూ వచ్చి ఆవిడని

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES



FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

తీసుకువెళ్ళాడు. 'ఏం జరిగింది' నలిగిన మనిషి, ఎర్రబడ్డ కళ్ళు చూసి సిద్ధార్థ కంగారుగా అన్నాడు. 'ఎంలేదు' నిర్లిప్తంగా అందామె. భర్త జ్ఞాపకాలతో బాధపడుతోందని అనుకున్నాడు. కార్యక్రమం ప్రారంభమయింది. అన్నీ పతాక స్థాయిలో ఉన్నాయి ఏర్పాట్లు. కనీసం ఐదు లక్షల జనం వచ్చుంటారు. వచ్చిన పెద్దలు మాట్లాడుతున్నారు. "అతడు మరణించాడా లేదు. లేదు. మనలోనే ఉన్నాడు. ఉంటాడు. సంగీత ప్రపంచం చీకటి కానన్నాళ్ళు అతనికి మరణం లేదు" ఆయన ఆవేశం వెనుకగా పార్వతికి గతం వినిపిస్తోంది. "అంతే పార్వతీ! నన్ను మొన్న సభలో అలా మెచ్చుకున్నారని, తన సినిమాలో పాడతానంటే నా గొంతు సినిమాకి బాగుండదనీ ఏహీరోకి సరిపోదనీ, అలా బాగా పాడగలిగే ప్రతీవాళ్ళ చేతా సినిమాలో పాడించమనీ ఇలా నాకెన్నో హితోక్తులు చెప్పి పంపించేశారు" అదిగో ఆ వ్యక్తే ఇప్పుడిలా లక్షలమంది ముందు తన అబద్ధాల అల్లికలను బయట పెడుతున్నాడు. తనెందుకిలా ప్రతీ విషయం పట్టించుకుంటోంది, తనకి తానే సంబాళించుకుంది పార్వతి. ప్రముఖ గాయకులందరు పాడారు. కవులు అతని మీద కవిత్వం చెప్పారు. మిత్రులు అనుభావాలని, అంతరంగాలనీ అంతమందిలో విన్నవించుకున్నారు. "ఆఖరుగ శ్రీమతి పార్వతీ రఘురాం గారికి మెమెంటో ఇస్తున్నాం. దయచేసి అందుకోవలిసిందిగా ప్రార్థన." ఎనౌన్స్‌మెంట్ వినిపించింది. 'నా భర్తను గురించి నాకు జ్ఞాపిక!!' ఈ రకం ఆలోచనలను ఆపి వెళ్ళి తీసుకొని నమస్కరించి వచ్చెయ్యబోయింది. "అందరూ రఘురాంతో గల పరిచయాన్ని పురస్కరించుకొని చెప్పారు. శ్రీ మతి రఘురాం కూడా గాయని. ఆమెను కూడా నాలుగు మాటలు మాట్లాడమని కోరుతున్నాం" కన్వీనరు గొంతు మైకులో. తను చెప్పదలిచింది చెప్పడానికి ఇదే సమయం. అవును. ఆగింది పార్వతి. మైకు ముందు నిలుచుంది. "సభాసదులకు నమస్కారం. శ్రీ రఘురాం గారికి పత్నినయిన అదృష్టంకి నోచుకున్నాను. అందుకు భగవంతుడికి ఎన్నివేల కృతజ్ఞతలను చెప్పను! రఘురాం గారు మీఅందరికీ గాయకుడిగానే తెలుసు. కానీ..... నాకు ఆయనలోని మహోన్నత వ్యక్తి తెలుసు. మానవతావాది తెలుసు. వితరణ శీలిగా తెలుసు. ఇన్ని తెలిసిన వ్యక్తికి లోకం పోకడ తెలియదు. చెంపదెబ్బ కొట్టిన తల్లి అక్కున చేర్చుకుంటే అలగడం తెలియక అల్లుకునే పసివాడి తత్వం. చీదరించుకున్నవాడు చిన్న మేలు చేస్తే మేలునే జ్ఞాపకముంచుకొనే మంచి తత్వం. ఒక వ్యక్తి తన ముందు ఒకలా వెనుక ఒకలా ప్రవర్తిస్తున్నాడని తెలిసినా జాలిపడగలిగే మహోన్నత వ్యక్తిత్వం. ఇన్ని ఉన్నా లౌకికం తెలియని వ్యక్తి. తనకి కావలసినట్టుగా రోజులు, అవకాశాలు మార్చుకోలేని మనిషి. కానీ చాలా కాలంగా నాకో సందేహం ఉంది" చుట్టూ కలయ చూసింది పార్వతి. అందరూ నిశ్శబ్దంగా వింటున్నారు.

"ఇది న్యాయంగా ఎవరికి వారు వేసుకోవలిసిన ప్రశ్న. అంతరాత్మని అడగండి. ఈ రోజు ఈఉత్సవంకి వచ్చిన ప్రతీ ఒక్కరికీ అతని పట్ల అంత ఆరాధన ఉందా? మిగిలిన ఈ అకర్షణలేమీ లేకపోతే అతని మీద భక్తితో మీరంతా వచ్చేవారేనా? ఆలోచించండి. మనకి ఇది బాగా అలవాటు. గాంధి జయంతినాడు తెల్లారక ముందునుంచీ గాంధి, గాంధి అంటాం. మర్నాటినుంచి మరచిపోతాం. ఒక వ్యక్తిని సంస్మరించడం అంటే వాళ్ళ సిద్ధాంతాలని గౌరవించి పాటించడం. కళాకారులని గౌరవించాలంటే ఈ సభలూ, సమావేశాలు ఇంత ఎత్తున అవసరమా? భక్తి ప్రధానం కానీ మాల కాదే! ఇంత రంగవైభవంగా జరిగిన ఈ ఖర్చుతో ఒకప్పుడు కళాకారులుగ వెలిగి, కాలప్రభావంతో వెనక్కి నెట్టబడి, బ్రతకలేక జీవితం సమస్యగా వెళ్ళబుచ్చుతున్న ఓ నలుగురు కళాకారులకి ఏడాదికొకసారి ఇటువంటి సంస్మరణనాడు సహాయం చేయవచ్చునే! దానివల్ల వారి ఆత్మ శాంతించదా? ఆసక్తి ఉండీ, ప్రతిభ ఉండీ డబ్బులేక విద్యలో ఎత్తుకు ఎదగలేక పోతున్న బీద విద్యార్థులకు సంగీత పరికరాలను కూర్చడం ద్వారానో, లేదా సరియైన గురువుకు అప్పగించి ఆ డబ్బు చెల్లించడం ద్వారానో సహాయపడితే ఈ సంస్మరణకు ఎంత అర్థం, పరమార్థం వస్తాయి! అయన బ్రతికుండగా ఎన్ని పాట్లు అర్థం ఉన్నవీ, లేనివీ పడ్డారు. దయచేసి ఈ ఉత్సవాలని సార్థకపరచమని వేడుకుంటున్నాను." కన్నీళ్ళతో నమస్కరిస్తూ పడిపోయింది పార్వతి. సిద్ధార్థ తెల్లబోయాడు. తనేమనుకున్నాడు? ప్రొద్దుట ఆమె దైన్యస్థితి చూశాడు. అవకాశం ఇస్తే తనకు సాయం చెయ్యమంటుందని అనుకున్నాడు. కానీ ఆమె మానసికంగా ఎంత పరిణితి చెందింది! మానవత్వంతో ధన్యత పొందింది. నిజమే! ఆశయాలని అర్థం చేసుకొని ఆచరించడానికి ప్రయత్నించడమే సంస్మరణం. ఆలోచనలనాపి పార్వతిని తీసుకొని ఆస్పత్రికి బయలుదేరిన మూర్తిని అనుసరించాడు సిద్ధార్థ. జనం పాపం ఇంకా ఆలోచిస్తూనే ఉన్నారు . నిశ్శబ్దంగా!!

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# "మంచి సలహా ఇచ్చానా?"

-మాలెంపాటి ఇందిరా ప్రియదర్శిని, Atlanta, GA

డాక్టర్ మధుమాలిక క్లినిక్ పూర్తి చేసుకుని, తన డెస్క్ దగ్గర కూర్చుని పేపరు వర్క్ చూస్తోంది. అక్కడ ఉన్న చార్టులన్నింటిలోనూ, ఒక చార్టు మీద ఆమె దృష్టి ఆగిపోయింది. ఆచార్టునే మాటిమాటికీ చూస్తోంది. అది సూజన్ స్మిత్ చార్టు. ఎందుకో ఈరోజు సూజన్‌తో జరిగిన సంభాషణ, మధులిక మనస్సులో మెదులుతూనే ఉంది. సూజన్‌కు 20 సంవత్సరాలు. మధులిక సూజన్‌ను నాలుగయిదు సంవత్సరాలుగా క్లినిక్‌లో చూస్తూ ఉంది. ఈరోజు వచ్చిన దగ్గరనుండి ఎంతో దిగులు గా కనిపించింది. ఎప్పుడూ సంతోషంగా నవ్వుతూ మాట్లాడుతూ ఉండే సూజన్, దిగులుగా కనిపించేసరికి, మధులిక దగ్గరకూర్చుని కారణం అడిగింది. భోరున ఏడుస్తూ చెప్పింది, సూజన్ "క్రిస్ నాతో విడిపోయాడు". సూజన్, క్రిస్ దాదాపు నాలుగేళ్ళనుండి డేట్ చేస్తున్నారు. క్రిందటిసారి ఆఫీసు విజిట్‌కు వచ్చినపుడు, క్రిస్ ప్రపోజ్ చేశాడని చాలా సంతోషంగా, వేలికి ఉన్న రింగ్ చూపించింది. ఇప్పుడు ఇలా ఎందుకు జరిగిందో మధులికకు అర్థం కాలేదు.

"కారణం అడిగావా? ఎందుకు విడిపోవాల్సి వచ్చింది, కారణం చెప్పలేదా?" అని అడిగింది మధులిక.

సూజన్ వెక్కిళ్ళు పెడుతూ, "నాకు తెలియదు. కారణం అడగాలని కూడా నాకు అనిపించలేదు. నాకు చాలా కోపం వచ్చి రింగ్ విసిరి అతని ముఖం మీద కొట్టి వచ్చాను", అన్నది.

"పోనీలే, ఊరుకో! నీవింకా చాలా చిన్నదానివి. ఎంతో ఫ్యూచర్ ఉంది. నీకు కంపాటబుల్ గా ఉండేవ్యక్తి తో పరిచయం కాకపోదు. ఆ అవకాశం తప్పకుండా వస్తుంది. అప్పుడు ఈవిషయం గుర్తుకు కూడారాదు" అని చెప్పి కన్సోల్ చేయటానికి ప్రయత్నించింది.

మధులిక సూజన్ కు ఓదార్పు గా ఆమాటలు చెప్పింది కాని, అది తన మనసు లోతులనుండి వచ్చిన సలహాయేనా? తను సూజన్ కు ఇచ్చిన సలహా ట్రూత్ ఫుల్ గా ఇచ్చిందేనా? మధులిక ఆలోచనలు పదిహేను సంవత్సరాలు జరిగినా గతమంతా కళ్ళముందు సినిమా రీళ్ళు కదిలినట్లు కదులుతోంది.

అది విశాఖపట్నం. మధులిక మెడికల్ కాలేజీలో రెండవ సంవత్సరం చదువుతున్న రోజులు. ఆరోజు కాలేజీ యానివర్సిరీ రోజు. ప్రోగ్రామ్స్ చాలా బాగా జరుగుతున్నాయి. స్టేజ్ డెకరేషన్సు, లైట్లు పెట్టటం వాటన్నిటితో, స్టూడెంట్స్ హడావిడిగా తిరుగుతున్నారు. సడెన్‌గా స్టేజ్ మీదనుండి ఒక మెలోడియస్ వాయిస్ వినిపించింది ఆపాట ఎంతో వీనుల విందుగా ఉంది. మధులిక స్టేజి మీదకు చూసింది. శ్యామ సుందర్ మైక్ ముందు నిలబడిఉన్నాడు.

శ్యామసుందర్ ను మధులిక తన క్లాసులో చాలాసార్లు చూసింది - కాని ఎప్పుడూ మాట్లాడే అవకాశం దొరకలేదు. పాట పూర్తవగానే, శ్యామ్ క్రిందకు వచ్చాడు. మధులిక అతని దగ్గరకు వెళ్ళి "పాట చాలా బాగా పాడారు. మీగొంతు చాలా బాగుంది." అన్నది. శ్యామ్ చిన్నగా నవ్వి "థ్యాంక్స్" అన్నాడు. ఆ తరవాత ఇద్దరికీ ఏం మాట్లాడాలో తెలియలేదు. కాని ఆరోజు నుంచి వారిద్దరి పరిచయం పెరిగింది.

లైబ్రరీ లో కలిసి చదువుకోవటం, కాంటిన్ లో కలిసి కాఫీ తాగటంతో మొదలయిన స్నేహం, రోజూ కాలేజీ అయిపోగానే సాయంత్రం బీచ్ దగ్గర కలుసుకుని కబుర్లు చెప్పుకోవటం వరకూ పెరిగింది. క్రమంగా మధూ, శ్యామ్‌ల స్నేహం బాగా పటిష్టమయింది. స్నేహం ప్రేమగా మారుతున్నట్లు ఇద్దరూ గమనించారు. మెడికల్ కాలేజీలో ఫైనల్ యియరుకు వచ్చేప్పటికి మధూ, శ్యామ్ ఒకరిని విడిచి ఒకరు ఉండలేనంత దగ్గరయ్యారు.

వైజాగ్ లో బీచ్ ఒడ్డున నడుస్తూ సూర్యాస్తమయాలు చూస్తూ, ఎన్నో సాయంత్రాలు గడిపారు. భవిష్యత్తు గురించి ఎన్నెన్నో కలలు, ఆశలు!! ఇద్దరూ కలిసి మెడికల్ ప్రాక్టీసు పెట్టి బీదవాళ్ళకు అందుబాటులో ఉంటూ వైద్యం చేయాలనీ, వైద్యంతో పాటు, సమాజంలో అట్టడుగున ఉన్నవాళ్ళను ఎడ్యుకేట్ చేసి, సమసమాజ నిర్మాణానికీ, సామాజిక చైతన్యానికీ పాటుపడాలని ఎన్నెన్నోఊహించు కునేవాళ్ళు; ఆరోజుల్లో,వాళ్ళ ఊహాగానానికి ఏపరిధులూ, ఏఅడ్డంకులూ ఉండేవి కావు. భవిష్యత్తు మీద ఎంతో నమ్మకం, అంతులేని ఆశా ఉండేవి.

మధులిక నాన్నగారు రాజశేఖర శాస్త్రిగారు పేరు మోసిన లాయరు. ఆయన కేసుతీసుకుని కోర్టులో వాదిస్తే ఆకేసు గెలిచినట్లే లెఖ్ఖ. ఆయన పరపతి ఆరాష్ట్రమంతా వ్యాపించింది. ఆయన సతీమణి శాంతమ్మ చాలా సాంప్రదాయకంగా ఉంటారు. మడీ, ఆచారాలతో, నిత్యం దైవపూజలతో గడుపుతూ ఉంటారు. రాజశేఖరంగారికి పిత్రార్జితమయిన ఆస్తితో పాటు, లాయరు వృత్తిలో సంపాదించిన ఆస్తి కలిసి, ఆయనకు సమాజంలో అత్యున్నత స్థానాన్ని కలిగించింది. వారికి ఇద్దరు అమ్మాయిలు, మధులిక, స్వాతి. వాళ్ళిద్దరితో రాజశేఖరంగారు చాలా సన్నిహితంగా ఉంటారు. ప్రతీ సాయంత్రం డిన్నరు టేబులు దగ్గర, ఆయన యిద్దరు అమ్మాయిలతో ఎన్నోవిషయాలు డిస్కస్ చేస్తారు. కాలేజి యాక్టివిటీస్ దగ్గరనుండి, సమాజంలో జరుగుతున్న అక్రమాల గురించీ, చివరికి రాజకీయాల వరకూ చర్చలు సాగుతూ ఉంటాయి. ఆయన పిల్లలిద్దరి అభిప్రాయాలకు ఎంతో విలువనిస్తారు.

స్వాతి కాలేజీలో ఆఖరి సంవత్సరం డిగ్రీ కోర్సు చదువు తున్నది. రోజూ ఉదయం కోర్టుకు వెళ్ళబోయేముందు, ఆయన స్వాతిని ఉమెన్స్ కాలేజీ దగ్గర, మధులికను మెడికెల్ కాలేజీ దగ్గర, కారులో దింపి వెళుతూ ఉంటారు. మధులికకు కాని, స్వాతికికాని ఎప్పుడు ఏం కావలసినా వెంటనే సమకూరుస్తూ ఉంటారు.

శ్యామ సుందర్ విషయం అందుకు పూర్తిగా వ్యతిరేకం. అతను సమాజంలో అట్టడుగు మెట్టుకు చెందినవాడు. అతనిది చాలా

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

**RAJEEV K. UPADYA, DMD**

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**
***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

***Capsule (Camera-Pill) Endoscopy***
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

బీదకుటుంబం. శ్యామసుందర్ తండ్రి ఏరోజు కారోజు కూలిపని చేసి తెచ్చిన డబ్బులతో ఇల్లు గడుస్తుంది. శ్యామసుందర్ తల్లికి ఎప్పుడూ అనారోగ్యమే. ఆమె మందులకు, ఇల్లుగడవడానికి కుటుంబసంపాదన చాలదు. చాలా వరకు అప్పులతోనే కాలం గడుస్తోంది. శ్యామసుందర్ చాలా మంచి మార్కులతో ఇంటర్ మీడియట్ పాసవటం వల్లా, బాక్ వర్డ్ క్లాసుకు చెందిన వాడు కావటం వల్లా అతనికి స్కాలర్ షిప్ వచ్చింది. స్కాలర్ షిప్ డబ్బు, మెడికల్ కాలేజీలో జీతాలు కట్టటానికీ హాస్టలు ఖర్చులకూ సరిపోతుంది. కాని ఏదైనా కొత్త పుస్తకాలు కొనాలన్నా, ఎక్స్‌కర్షన్ లాంటి వాటికి వెళ్ళాలన్నా అతని దగ్గర డబ్బులు ఉండవు. పరోక్షంగా మధులిక చాలా సార్లు శ్యామ్‌కు డబ్బు సహాయం చేసేది. ఇద్దరి స్నేహం, ప్రేమగా మారుతున్న విషయం గమనించినప్పుడు శ్యామ సుందర్ కు కొంచం భయం కలిగింది. "మధూ! ఒకరిని విడిచి ఒకరు ఉండలేనంత దగ్గర అవుతున్నాం. నిన్ను జీవిత భాగస్వామినిగా పొందలేక పోతే నేనేమయిపోతానో నాకే తెలియదు."

"శ్యామ్ ! నీకా సందేహం ఎందుకొచ్చిందసలు?" "మధూ! నీ అంతస్థు వేరు. నాఅంతస్థు వేరు. సమాజం మనం ఊహించుకునేంత ముందుకు పోలేదు. మీ తల్లిదండ్రులు మన పెళ్ళికి ఒప్పుకోకపోతే ఏం జరుగుతుంది? నీవు లేని జీవితం నేను ఊహించుకోనుకూడా లేను మధూ?"

"పిచ్చి శ్యామ్! ఇన్నాళ్ళ మన స్నేహంలో నీవు నన్నర్థం చేసుకున్నది యింతేనా? నిన్ను విడిచి నేను మాత్రం ఉండగలనా? మనిద్దరినీ ఎవరూ విడదీయలేరు శ్యామ్! నాకు భవిష్యత్తు మీద చాలా నమ్మకం ఉన్నది. సమాజంలో ఈ అంతస్థులూ అవీ మనం కల్పించుకునేవి. వీటన్నిటిని అధిగమిచటం నాకేమీ కష్టం కాదు." అన్నది.

"మధూ ! మీ నాన్నగారి సంగతేమిటి? ఆయనకు సమాజంలో చాలా పరపతి ఉన్నది. పేరు మోసిన క్రిమినల్ లాయరు. ఆయనకు వ్యతిరేకంగా నాలాంటి బీదవాణ్ణి, సమాజంలో అట్టడుగు జాతికి చెందినవాణ్ణి పెళ్ళి చేసుకోగలవా?" "శ్యామ్ మానాన్నగారి సంగతి నీకు తెలియదు. ఆయన చాలా లిబరల్ గా ఆలోచిస్తారు. ముఖ్యంగా ఆయన నాకోరికకు విలువిస్తారు. ఆనమ్మకం నాకుంది. ఒక వేళ మాఅమ్మానాన్నా మన పెళ్ళికి వ్యతిరేకించినా, ఆ యింటినీ ఆ సమాజాన్నీ వదిలి వచ్చే ధైర్యం నాకుంది. నాకు ఈ ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమయినది నీప్రేమను పొందటం. నీవు లేకుండా నేను జీవించలేను శ్యామ్!"

ఫైనల్ యియర్ పరీక్షలవగానే యింట్లో చెప్పిపెళ్ళిచేసు కోవాలని యిద్దరూ నిర్ణయించుకున్నారు. ఒక రోజు ఉదయం కాలేజీలో దింపబోయేముందు, రాజశేఖరంగారు "మధూ! ఇవాళ సాయంత్రం యింటికి త్వరగా వచ్చేసెయ్యి. లైబ్రేరీకి వెళ్ళకు. యివాళ నాబెస్ట్ ఫ్రెండ్ మన యింటికి వస్తున్నాడు. వాళ్ళబ్బాయి అమెరికానుండి సెలవలో యిండియాకు వచ్చాడు. వాళ్ళిద్దరినీ పరిచయం చేస్తాను." అన్నారు.

భాస్కరరావుగారూ, రాజశేఖరం గారూ లాకాలేజీలో క్లాసుమేట్సు. భాస్కరరావుగారు హైదరాబాదులో హైకోర్టు లాయరుగా పని చేస్తున్నారు. వాళ్ళబ్బాయి రవీంద్ర న్యూయార్కులో సర్జరీరెసిడెన్సీ చేస్తున్నాడు. నాలుగువారాలు సెలవు తీసుకుని యిండియా వచ్చాడు. వాళ్ళు సాయంత్రం ఐదు గంటలకు వచ్చి, రాత్రి తొమ్మిది గంటల దాకా ఉండి వెళ్ళారు. ఆ టయిమ్‌లో చాలా విషయలమీద సంభాషణలు జరిగాయి. అమెరికా మెడికల్ ఫీల్డులో ఎంత అడ్వాన్స్‌మెంట్ ఉందో వివరంగా చెప్పుకుంటూ వచ్చాడు రవీంద్ర.

వాళ్ళు వెళ్ళి పోగానే, రాజశేఖరంగారు, మధును తన ఆఫీసు రూముకు పిలిచారు. "మధూ ! నీతో కొద్దిగా మాట్లాడాలి యిక్కడ కూర్చో తల్లీ! " అన్నారు.

"రవీంద్ర గురించి నీ ఉద్దేశ్యం ఏమిటి?" అని అడిగారు. "నాఉద్దేశ్యం ఏముంది? మంచివాడిలాగానే ఉన్నాడు. అయినా రెండుమూడు గంటలు మాట్లాడినంత మాత్రాన మనిషి గురించి ఏం తెలుస్తుంది నాన్నా?" అన్నది. "రవీంద్ర పెళ్ళిచేసుకోవాలనే నాలుగు వారాలు సెలవు పెట్టి యిండియాకు వచ్చాడట. వాళ్ళకు నీవు బాగా నచ్చావట. నీకు కూడా రవీంద్ర నచ్చితే త్వరలో ముహూర్తాలు పెట్టిద్దామనుకుంటున్నాను. నీచదువు కూడా పూర్తవుతోంది. నాకు ఈ సంబంధం అన్ని విధాలా నచ్చింది. భాస్కర్ నాకు ఎప్పటినుండో తెలుసు. వాళ్ళది చాలా మంచి కుటుంబం." అన్నారు.

మధు కొద్ది నిముషాలు మౌనంగా ఉండిపోయింది. ఆమె యిలాంటి సంభాషణ ఊహించలేదు. "నాన్నా! నీతో ఒక ముఖ్య మయిన విషయం మాట్లాడాలి. పరీక్షలవగానే, ఈ విషయం మీకు చెప్పాలనే ఎదురుచూస్తున్నాను.... నేనూ, మాక్లాస్ మేట్ శ్యామ్ సుందర్ పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నాము. మాయిద్దరికీ చాలా రోజులుగా స్నేహం ఉంది. యిద్దరం ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్నాం" అన్నది.

రాజశేఖరంగారు ఒక్కనిముషం మౌనంగా ఉండిపోయారు. ముఖం మీది చిరునవ్వు మాయమయ్యి గంభీరంగా ఉన్నారు. మనసు లోని కోపాన్ని బయటకు కనిపించ నివ్వకుండా "శ్యామసుందర్ అంటే, ఆపాటలు పాడే అబ్బాయేనా?"అని అడిగారు.

"అవును నాన్నా! శ్యామ్ సుందర్ చాలా మంచివాడు. మా పరీక్షలవగానే అతను మిమ్మల్ని ఒకసారి కలవాలనుకుంటున్నాడు."

"మధూ! రవీంద్ర సంగతి ఒక్కసారి ఆలోచించమ్మా. అతను ఎంతో మంచి కుటుంబంలోనించి వచ్చాడు. వాళ్ళనాన్నా నేనూ ఎప్పటినుండో స్నేహితులం. రవి న్యూయార్కులో సర్జరీ రెసిడెన్సీ చేస్తున్నాడు. ఈ సంబంధం కుదిరితే నీ భవిష్యత్తు బంగారంలా ఉంటుంది. ఆశ్యామ్‌సుందర్ నీకేమి యివ్వగలడు. ఆలోచించు. ఇంత మంచి అవకాశం పోగొట్టుకోవద్దు." అన్నారు.

"ఆలోచించడానికి ఏమీలేదు నాన్నా. నేనెప్పుడో ఈ నిర్ణయం చేసుకున్నాను. ఇది ఒక్క రోజు ఇంపల్సివ్ గా తీసుకున్న నిర్ణయం కాదు

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com



# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**

**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

- మూడుసంవత్సరాల స్నేహంలో నుండి యివాల్యయిన డెసిషన్ మీరేం చెప్పినా మా నిర్ణయంలో మార్పు రాదు నాన్నా!" కూతురి మాటల్లోని ధృడత్వాన్ని, ఆమె ముఖంలోని గాఢ నమ్మకాన్ని, స్పష్టంగా చూశారు రాజశేఖరంగారు. ఆయనకు కాసేపు ఏం మాట్లాడాలో తెలియలేదు. "సరే అయితే! నీజీవితం, నీయిష్టం. అమ్మతో ఈ మాటలేమీ చెప్పకు. చాలా గొడవ చేస్తుంది. నేను నెమ్మదిగా నచ్చచెబుతాను." అన్నారు.

ఆరోజు తరవాత మళ్ళీ ఆప్రసక్తి రాలేదు. నాన్నగారు అంత తేలికగా వప్పుకున్నందుకు, ఈ సమస్య యింత త్వరగాతీరిపోయి నందుకు మధులిక ఎంతో సంతోషించింది. ఫైనల్ యియర్ పరీక్షలు పూర్తయాయి, శ్యామసుందర్ వాళ్ళఊరు వెళ్ళి వాళ్ళ అమ్మానాన్నలతో పెళ్ళి విషయం మాట్లాడి త్వరలోనే తిరిగి వస్తానని వెళ్ళాడు. శ్యామ సుందర్ ఊరు వెళ్ళి రెండు వారాలు పైగా అయింది. అతనికోసం మధులిక రోజూ ఆతురతగా ఎదురుచూస్తోంది. శ్యామ్‌కి ఏమయింది? యింకా రాలేదు. ఒక వారంలో తిరిగి వస్తానని వెళ్ళాడు. మధుకు చాలా కంగారుగా ఉంది. అతని నుండి ఏకబురూ రాలేకపోతే తనే వాళ్ళ ఊరు వెళదామనే ప్రయత్నంలో ఉంది మధులిక. వాళ్ళమ్మగారికి ఆరోగ్యం సరిగా ఉండదని చెప్పాడు. ఏదైనా యిబ్బందులలో ఉన్నాడేమో? ఏవిషయమూ తెలియపరచ కుండా ఇన్నాళ్ళేం చేస్తున్నాడు?

ఆవేసవిలో ఎండలు విపరీతంగా ఉన్నాయి. విశాఖపట్నం వీధులు మిట్టమధ్యాహ్నం వేడిగాడ్పుల వల్ల నిర్మానుష్యంగా ఉన్నాయి. మధులిక మనస్సులో చెలరేగుతున్న వేదన ఆవేసవి ఎండలకన్నా వేడిగా ఉంది. ఆరోజు ఉదయం శ్యామసుందర్ దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. ఎంతో ఆతురతతో ఉత్తరం తెరిచింది మధులిక.

డియర్ మధూ !

నీకు యిలాంటి ఉత్తరం వ్రాయవలసి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. నేను చాలా బలహీనుణ్ణి మధూ! ఇక్కడ పరిస్థితులకు తలవంచక తప్పలేదు నాకు.

నేను యింటికి వచ్చేసరికి అమ్మ చాలా అనారోగ్య స్థితిలో ఉంది. తన చివరి కోరిక తీర్చమని నాచేత ఒట్టు వేయించుకుంది. తన అన్న కూతురు శారదతో నాపెళ్ళి జరిపిస్తానని వాళ్ళ అన్నకు మాట యిచ్చిందట. ఆమాట నిజం చేయమని నన్ను ప్రాధేయ పడింది. నేనేమీ చెప్పలేక పోయాను. శారదతో నాపెళ్ళి నిశ్చయ మయింది.

మధూ! నేను నీ కిచ్చిన మాట నిలుపుకోలేక పోయాను. నన్ను క్షమించమని అడిగే అర్హత కూడా నాకు లేదు. మధూ ఈ అనర్హుడి కోసం నీవు నీజీవితాన్ని వృధా చేయకు! నీవు ఎప్పుడూ సుఖంగా, సంతోషంగా ఉండాలని నాకోరిక.

అభాగ్యుడు శ్యామ సుందర్.

శ్యామసుందర్ లెటర్ చదివిన తరువాత మధు, మనసు స్తంభించి, ఏఆలోచనా లేకుండా షాక్‌లో ఉండిపోయింది. ఒక వారం రోజులు ఎవరితోనూ మాట్లాడలేక పోయింది. శ్యామసుందర్ యింత పిరికివాడని ఎప్పుడూ అనుకోలేదు. అతని పిరికితనంతో యిద్దరి సుందరస్వప్నాలూ చెల్లాచెదరు చేశాడు. అతని జీవితం తో పాటు తన జీవితాన్ని నాశనం చేసే అధికారం అతనికెవరిచ్చారు. నిరాశా, దుఃఖాలతో పాటు, మధులికకు శ్యామసుందర్ మీద కోపం కూడా పెరిగింది. ఈ చంచలుడి కోసమా తను యింతగా ఎదురు చూస్తోంది! చేసిన బాసలన్నీ అంత త్వరగా మరచి పోయాడా?

రాజశేఖరంగారు, "మధూ ! ఎంతకాలం ఇలా ఎదురు చూస్తావు తల్లీ! అవతల రవీంద్రా వాళ్ళు మన సమాధానం కోసం ఎదురుచూస్తున్నారు. వాళ్ళకు ఏదో ఒకటి చెప్పాలి!" అన్నారు.

"మీ యిష్టం నాన్నా! మీకేది మంచిదనిపిస్తే అదే చేయండి" అన్నది నిర్లిప్తంగా:

మరోవారం రోజులలో మధూ, రవీంద్రల వివాహం చాలా వైభవంగా జరిపించారు రాజశేఖరంగారు. వివాహం జరిగిన కొద్ది రోజులకే రవీంద్ర మధులికకు వీసా ఏర్పాట్లు చేశాడు. యిద్దరూ న్యూయార్కు వచ్చేశారు. రవీంద్ర తన రెసిడెన్సీలో చాలా బిజీగా ఉన్నాడు. రోజులు యాంత్రికంగా గడిచిపోతున్నాయి. మధులికకు ఏవిషయంలోను ఇంటరెస్టు కలగటంలేదు. బ్రతుకు నిస్సారంగా నిర్లిప్తంగా గడచిపోతోంది. రవీంద్ర చాలా మంచివాడు. మధును ఎంతో ప్రేమగా గౌరవంగా చూస్తాడు - ఆమె మాటకు విలువ యిచ్చి, ఏవిషయంలోనూ వత్తిడిపెట్టడు.

దాదాపు ఆరునెలలు గడిచి పోయాయి. మధులిక యు.ఎస్.ఎమ్.ఎల్.ఇ. పరీక్షలు పూర్తి చేసుకుని రెసిడెన్సీ కి అప్లై చేసింది. ఇప్పుడిప్పుడే మధు క్రొత్త జీవితంతో రాజీ పడుతోంది. పాతజ్ఞాపకాల పుటలను పూర్తిగా మూసి వేయటానికి ప్రయత్నం చేస్తోంది. ఇంతలో ఒక రోజు సుజాత దగ్గరనుండి ఉత్తరం వచ్చింది. సుజాత మధుకు మెడికల్ కాలేజీలో క్లోజ్ ఫ్రెండ్ సుజాత, మధూ, శ్యామ్ ముగ్గురూ కలిసి ఎంతో సంతోషంగా గడిపేవారు.

మధూ !

మీ నాన్నగారి దగ్గరనుండి నీ అడ్రసు తీసుకుని ఈ లెటరు వ్రాస్తు న్నాను. అసలు నీకు యీ లెటరు వ్రాయనా వద్దా అని చాలా మధన పడ్డాను చివరకు, ఈ విషయం నీకు తెలియపరచటం, ఫ్రెండ్‌గా నాబాధ్యత అనిపించింది. వారం రోజులక్రితం నాకు శ్యామ్ కనపడ్డాడు మధూ! మొదట్లో నేను అసలు గుర్తు పట్టలేకపోయాను. చాలా చిక్కిపోయాడు జబ్బుచేసిన మనిషిలా ఉన్నాడు. గడ్డం పెరిగింది. ఎక్కడో శూన్యంలోకి చూస్తున్నట్లుగా మాట్లాడాడు. అతను మెడిసిన్ పూర్తిగా వదిలేశాడు. హౌస్ సర్జన్సీ చేయటంలేదు. అతను నీకు లెటర్ లో వ్రాసిన విషయాలన్నీ అబద్ధం మధూ! నీపెళ్ళికి ముందు మీ నాన్నగారు శ్యామ్ వాళ్ళ ఊరు వెళ్ళారనే విషయం, నీకు బహుశా తెలిసి ఉండదు. ఆయన శ్యామ్‌తో చాలా సేపుమాట్లాడారట "నీవు మధులిక మంచి కోరే వాడివయితే, ఆమెకు మళ్ళీ కనిపించకు. మధూ భవిష్యత్తుకు, ఆమె సంతోషానికి నీవు అడ్డువస్తున్నావు. నీలాంటి వాడిని చేసుకుని నాకూతురు అష్టకష్టాలూ పడటం నాకిష్టం లేదు.

అలా జరగకుండా ఉండటానికి నేనేమయినా చేస్తాను. నీవు మంచిగా మర్యాదగా ఆమె దారికి అడ్డుతొలిగితే మంచిది" అని చెప్పారట. ఇదంతా నీకు తెలియపరచి, నీప్రశాంత జీవితంలో అలజడి కలిగించటం నాకు యిష్టంలేదు. అయినా శ్యామసుందర్ దీన పరిస్థితి చూశాక, నీకు తెలియపరచకుండా ఉండలేక పోయాను. నన్ను క్షమించు.

సుజాత

ఆలెటరు చదివిన తరువాత మధులికకు రెక్కలు కట్టుకుని వెళ్ళి శ్యామ్ దగ్గరవాలలనిపించింది. అణచుకోలేని దుఃఖం. ఏం చేయాలో తోచని విపరీతమైన బాధ కలిగింది. "శ్యామ్ ఎందుకిలా చేశావు? నేనేమిటో నీకర్థం కాలేదా? ఈ ప్రపంచంలో మానాన్నే కాదు, ఏ శక్తీ మనను విడదీయలేదని చెప్పాను కదా? నామీద అంత నమ్మకం లేక పోయిందా నీకు? ఇదేనా, అన్నాళ్ళ మన స్నేహంలో నీవు నన్ను అర్థం చేసుకున్నది? మరో నిమిషంలో శ్యామ్ మీద చాలా కోపం వచ్చింది.

నీ అబద్ధాలతో నీ జీవితం తో పాటు, నాజీవితాన్ని కూడా బలి పెట్టే అధికారాన్ని నీకెవరిచ్చారు? నీవు లేకుండా నేను సుఖం గా ఉండగలనని ఎలా అనుకున్నావు? నాసుఖం కోసం, చాలా త్యాగం చేస్తున్నాననుకున్నావు. ఇంత పొరపాటుగా ఎలా ఆలోచించావు?"

మళ్ళీ మధులిక ఆలోచనలు, తండ్రి చేసిన మోసం, మంచి మాటలతో తనను వంచించిన విధానం వైపు మళ్ళాయి. తన తండ్రి ఇంత దుర్మార్గంగా ఎలా చేయగలిగాడు. తన కోరిక ఆమోదించి నట్లుగా నటించి తన మనసు అర్థం చేసుకున్నట్లు మాయమాటలు చెప్పి, శ్యామ్ సుందర్ ను ఉపయోగించుకుని, తన ప్లాను అనుకున్న విధంగా జరిగేటట్లు చేశాడు. మధులిక మనసు తండ్రి మీద కోపంతో మండిపోయింది.

అయినా తను మాత్రం శ్యామ్ ను ఏం అర్థం చేసుకుంది? అతన్ని గురించి తను అంత తక్కువగా ఎలా అంచనా వేసింది? శ్యామ్ వ్రాసిన ఉత్తరం. చదివాక తను వాళ్ళ ఊరు ఎందుకు వెళ్ళ లేదు? అతనితో ముఖాముఖిగా మాట్లాడి అసలు నిజమేమిటో ఎందుకు తెలుసుకోలేదు? తను చాలా పొరపాటు చేసింది.

ఇలా మధనపడిన తరువాత, కొద్దిరోజులకు మధు ఒక నిర్ణయానికి వచ్చింది. రవీంద్రకు అన్నీ వివరంగా చెప్పి తను శ్యామ్ దగ్గరకు వెళ్ళిపోవటానికి నిర్ణయించుకుంది. జరిగిన పొరపాట్లు సరిదిద్దుకుని కొత్త జీవితం ప్రారంభించాలి అలా నిర్ణయం తీసుకున్న తరువాత మధూ మనసు ప్రశాంత పడింది. సాయంత్రం రవీంద్ర రాగానే అతనితో అన్నీ చెప్పాలని ఎదురుచూస్తోంది. అంతలో ఫోన్ రింగ్ అయింది. అవతలి నుండి లాబ్, ఆమె బ్లడ్ టె స్ట్ రిజల్ట్ చెబుతున్నారు. బ్లడ్ ప్రెగ్నెన్సీ టెస్టు పాజిటివ్ వచ్చిందని చెప్పారు.

మధు జీవితం మరొక మలుపు తిరిగింది. తను తల్లి కాబోతోంది. ఈ పరిస్థితిలో తను తీసుకోబోయే నిర్ణయం సమంజస మేనా? తన స్వార్థం కోసం పుట్టబోయె బిడ్డకు అన్యాయం చేయ గలదా? బిడ్డకు తండ్రిని దూరం చేయగలదా? రవీంద్ర చాలా మంచివాడు. ఈ జరిగిన దాంట్లో అతని తప్పేమీ లేదు. తను తీసుకోబోయే నిర్ణయం వల్ల అతనికి శిక్షపడుతుంది. ప్రశాంతమయిన అతని జీవితంలో అల్లకల్లోలం రేగుతుంది. ఇన్ని రకాల ఆలోచనలతో మధు మళ్ళీ అశక్తురాలయింది. మళ్ళీ ఆమెకు జీవితంతో రాజీ పడక తప్పలేదు. గుప్తంగా గుండెల్లో దాచుకున్న రహస్యాన్నీ, వ్యధనూ రవీంద్రకు చెప్పనేలేకపోయింది.

సంవత్సరాలు గడిచిపోతున్నాయి. మధులిక రెసిడెన్సీ పూర్తి చేసి ప్రాక్టీసు మొదలు పెట్టింది. పాత జ్ఞాపకాలన్నీ ఎక్కడో మారు మూల మరుగుపడి పోతున్నాయి. మామూలు రొటీన్ లైఫ్‌కు అలవాటు పడిపోయింది మధులిక! అప్పుడప్పుడూ సాయం సంధ్య వేళల్లో, అందమైన వెన్నెల రాత్రులలో చందమామను చూసినప్పుడు, శ్యామసుందర్ గుర్తుకు వచ్చి, మనసంతా వ్యధతో నిండిపోతుంది తప్ప మామూలుగా తన ఇంటి పనీ, పాపపనీ, మెడికల్ ప్రాక్టీసు చూసుకోవటంతో రోజులు గడచిపోతున్నాయి.

పాత జ్ఞాపకాల పుటలలోనుండి బయటపడి మధులిక సూజన్ స్మిత్ చార్టు చేతిలోకి తీసుకుంది. సూజన్ ఇంకా ఆఫీసు నుండి వెళ్ళిపోలేదు. ఫ్రంట్ డెస్క్ దగ్గర సెక్రటరీతో ఏదో చెబుతూ కళ్ళు తుడుచుకుంటోంది. "సూజన్ ఒక్కసారి నా ఆఫీసురూమ్‌లోకి రా! నీతో మాట్లాడాలి" అని పిలిచింది. "సూజన్ ! క్రిస్ ఎందుకిలా చేస్తున్నాడో నీకు కొంచెం కూడా క్లూలేదా?" అని అడిగింది. "నేను ఊహించగలను. పెళ్ళి విషయం వచ్చిన దగ్గరనుండీ, క్రిస్ కొంచెం ఒక మాదిరిగా ప్రవర్తిస్తున్నాడు. మాపెళ్ళివాళ్ళు పేరెంట్సుకు యిష్టం లేదనుకుంటాను. వాళ్ళ రెలిజియన్ వేరు, మారెలిజియన్ వేరు. వాళ్ళు జ్యూస్. మాతల్లిదండ్రులు బాప్టిస్టులు అందుకే అతని పేరెంట్సుకు మాపెళ్ళి యిష్టం లేదనుకుంటాను." అన్నది. "నీవు డైరక్టుగా వెళ్ళి క్రిస్ తో మాట్లాడు. నీ ప్రైడ్ కోసం మీ ఇద్దరి జీవితాలు పాడుచేసుకోవద్దు. మీప్రేమ నిజమైన ప్రేమే అయితే, ఈ మత బేధాలనేవి గుడ్డి సాకులు. కారణం ఏదయినా, మీయిద్దరూ మనసు విప్పి మాట్లాడుకుని సమస్య పరిష్కారం చేసుకోవటం మంచిది. ఈ సమయంలో, నీవు మాట్లాడలేకపోతే, జీవితమంతా పశ్చాత్తాపపడతావు." అని చెప్పింది.

ముఖంలో మళ్ళీ కొత్త ఆశ చిగురించటం స్పష్టంగా తెలిసింది. "థాంక్స్ డాక్టర్! నేను క్రిస్ తో మాట్లాడి చూస్తాను. నాకు అతని సంగతి బాగా తెలుసు. పేరెంట్స్ పెట్టే ప్రజరుకు సమాధానం చెప్పలేక ఇలా చేసి ఉంటాడు. నేను అన్నీ వివరంగా మాట్లాడటానికి ప్రయత్నిస్తాను" అన్నది. సూజన్ వెళ్ళిపోయాక మధు అలాగే ఆఫీసు కుర్చీలో కూర్చుని ఆలోచిస్తోంది. తను సూజన్‌కి సరయినసలహా యిచ్చానని తృప్తి కలిగింది. పదిహేను సంవత్సరాల క్రితం తను ధైర్యం చేసి శ్యామ్ దగ్గరకు వెళ్ళి ఉంటే, తన జీవితం ఇలా మలుపు తిరిగేది కాదు. ఆరోజు తను ఆ ధైర్యం చేయలేక పోబట్టి తన కలలన్నీ చెదిరి పోయాయి. ఇప్పుడు సూజన్, క్రిస్‌లు వాళ్ళ తప్పు సరిదిద్దుకుని, తమ కలలు పండించుకోవచ్చు.

***

# ఆలోచనలు

అప్పుడప్పుడూ ఏదో అవ్యక్తమైన భావం పావురాయి
రెక్కల చప్పుడై
గుండె గోడలపై ప్రతిధ్వనిస్తుంది.
ఇదమిద్ధం గా తెలియని ఆలోచన కదిలీ కదలనట్లు
మనసు పొరలలో బద్ధకం గా కదులుతుంది
ఆలోచనలు ఎంత అస్పష్టాలు!
పాక్షికంగా పారదర్శకమైన జలతారు పరదాల వెనుక
ప్రశ్నార్థకంగా నిలచిన జవ్వని నల్లని కనుదోయిలా.

తర్కపు పదునైన ఖడ్గం తో అస్పష్టపు మంచుతెరలను
ఒక్కటొక్కటిగా విశ్లేషించినపుడు కొందరి ఆలోచనలు
శమంతక మణులై ప్రకాశిస్తే
మరి కొందరి ఆలోచనలు గుడ్డిగవ్వలై గలగలలాడుతాయి
కొందరి ఆలోచనలు మాత్రం దూరం నించి
పరిమళించే మొగలి పొదలలా గుబాళించినా
నిర్మోహమాటంగా సువాసనల వలయాన్ని ఛేదించినపుడు
భయంకరంగా విషం చిమ్మే కాలనాగులై భయపెడతాయి.

\- వైదేహీ శశిధర్


**Vita-Lea®**
The World's Best
Multivitamin-Mineral

Nutriferon® A powerful breakthrough in immune system science. The ONLY dietary supplement in the US created by the discoverer of interferon that naturally increases the production of interferon in the body.

www.shaklee.net/personalized
Call: 1-800-207-7063
E-mail: A1physique@yahoo.com


## TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone : (973) 335-7671

తెలుగు కళా సమితి

### MEMBERSHIP APPLICATION FORM

From____________ To____________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apt#
__________ City State/Zip code

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: (  ) LIFE US $150  (  ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, c/o, Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550.
Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $ 0.75each time. **Please send us your new address every time you move promptly.**

Effective Date:
Name:
New Address: Street:
City, State, Zip:
Phone & E-Mail:
Old Address: Street:
City, State, Zip:

Mail to: TFAS c/o, Dr. Rathnam Chaguturu, 3 Edith Court, Princeton Junction, NJ 08550. Your cooperation is appreciated.

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

**VENKAIAH DAMA MS PE. CLU. ChFC**

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

## వేకువ సంధ్య

చెప్పలేని
దిగులు వ్యథలో
చలిని కప్పుకు వణికిన
ఒక ఎండు చేతుల రాత్రి -
ఎర్రెరగా తొంగిచూస్తున్న
చెట్ల చిగుళ్ళ చిరునవ్వులను
కాలాన్ని వెనక్కి జరిపి
కౌగలించుకుంటుంది .
మంచు మైదానమై
పరుచుకున్న
శిశిర చీకటిలోంచి
ఒకఆకుపచ్చని గడ్డిపూలమొక్క -
బంగారు రెమ్మల కళ్ళతో
తొట్టతొలి కిరణాన్ని
ముద్దాడుతుంది .
క్రూరమైన దినచర్యలో
ఒళ్ళంతా కమిలిన
ఆకాశం -
తళుక్కున వేళ్ళాడే
నెలవంక చిర్నవ్వుని
ఆప్యాయంగా అక్కున
చేర్చుకుంటుంది .
వెన్నెల రజనుతో మెరిసే
ఒక స్వేచ్ఛా సాయం కాలం
వళ్ళు విరుచుకుంటున్న
వేకువ తో
కరచాలనం చేస్తుంది
పూడుకుపోయిన గొంతుల
మౌన సంభాషణలని
బరువెక్కిన గడియారం
ముండ్ల గుసగుసలు మోస్తాయి
తడియారని మెరిసే కళ్ళని
కలిపేందుకు
కాశం చుక్కల చాపలా
చుట్టుకుంటుంది
సాయంత్రంలో మునిగిపోయే పగలూ
ఉదయమై ఎగిసిపోయే రాత్రీ -
జీవితం పరిమళించే
ఒక కొత్త రోజుగా
విచ్చుకుంటూ....

**- నారాయణస్వామి**

THIS PAGE IS SPONSORED BY PROGRESSIVE REALTY PARTNERSHIP

**PROGRESSIVE REALTY PARTNERSHIP**

**Dr. H. S. Gopalaswamy**
**33 King Arthur Ct., New City, NY 10956**
**Phone: (845) 708-0011**

**Mr. Venkaiah Dama**
**143-02 45th Ave. Flushing, NY 11355**
**Phone: (718) 886-1034**

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

## జై హనుమాన్

అశోకవనంలో సీతాదేవిని చూసివచ్చిన
శ్రీహనుమంతుని, వానరులు ఆతల్లిని
చూసినపుడు నీకు ఏమి అనిపించినది
అన ఆవాయుపుత్రుని అడగగా ఆ
వీరాంజనేయుడు ఇలా అంటాడు

కంటిని, కనుగొంటిని సీతమ్మ తల్లిని,
వేసితిని కుప్పిగంతులు,
తలచితిని, కలగంటి ఆరాముని ఆనందము,
మరచితిని, తొలిగెను నా వాయుపయన అలసట
కడుపు నిండెను, దప్పిక తీరెను తల్లీ,

తల్లీ జానకీ నీదర్శన భాగ్యం నా జన్మ తరించెను
యిది నాభాగ్యము, నావేడుక
ధన్యుడను, ధన్యుడను రాఘవా!
రామయ్య సీతా నాహృదయంలో నిలచిరి.
మరువను, మురిపించెను ఈ సుందరవనం.

## అమ్మ, మాఅమ్మ!!

భాస్కరుడు వుదయించెను ఆయింట,
శేషమ్మ నడచెను ఆయింట
వెంకటరామ నామము పలికెను ఆయింట
క్రిష్ణ పరుగెత్తెను ఆయింట,

విజయ ధ్వనించెను ఆయింట,
శ్రీలక్ష్మి కనిపించెను ఆయింట,
మురళి మ్రోగెను ఆయింట,
వెంకటా చలపతి నిలచెను ఆయింట,
అష్టదిగ్గజంబుల వంటి ఈ కొడుకుల, కూతుళ్ళ
కన్నహైమావతమ్మ, మాఅమ్మ ఆయింట,
మాఅమ్మ చాల పెద్దమ్మ ఆయింట,
ధన్యులము అమ్మ , తలచుదుము నిన్ను మాయింట.

— **చలపతి మానికొండ,** New York



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

Century 21
Real Estate for Your World

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Professional Service**

**Plan your next trip with us!**

**Best Fares**

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

## SERVICES

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


## వంటా-వార్పూ 4 (ఓట్ మీల్ తో తెలుగు వంటలు)

-- పరిణం లక్ష్మీ ఎస్. రావు

**9. ఓట్ ఫ్లవర్ తో వుత్తప్పం - పొంగరాలు:** ఇక్కడి వాళ్ళకు ముఖ్యంగా వృద్ధులకు, రోగిస్తులకు ఓట్ మీల్ తో బ్రెక్ ఫాస్టు చెయ్యడం, ఇవ్వడం పరిపాటు! మనలో చాలామందికి అది చప్పగా, రుచిలేనిదానిగా అనిపిస్తోంది! కాని ఈ ఆరోగ్యకరమయిన ఓట్ మీల్ తో రుచికరమైన ఉత్తప్పం (పొంగరాల మాదిరిగా) చేసుకోవచ్చు! 1 ఒక కప్ ఓట్ మీల్, 1/4 కప్ రైస్ ఫ్లవర్, 3/4 కప్ పెరుగు (యోగర్ట్) , తగినంత ఉప్పు, 1/8టీ స్పూన్ క్యూమిన్ సీడ్, 1/8 టీస్పూన్ రెడ్ పెప్పర్ పవుడర్, చాప్ చేసిన చిన్న గ్రీన్ చిల్లీస్, కొద్ది కొత్తిమీరి ఆకులు. ఈ పైన వ్రాసినవన్నీ పెరుగుతో బాగామిక్స్ చేసి, దోసెలమాదిరిగా వేసుకోవచ్చు! లేదా వేడి చేసిన పెనం మీద కొద్ది నూనె వ్రాసి, ఉత్తప్పం లాగ రెండు పక్కలా గోల్డన్ బ్రఉన్ కలర్ వచ్చేదాకా వేగించి తినవచ్చు. ఈ బేటర్ తో 3 పొంగరాలు చేసుకుని, టొమేటా లేదా కేరట్ చిట్నీ తో తిని చూడండి. చాలా బాగుంటుంది!

**10. పులుసు అటుకులు (పులిహోర అటుకులు):** మన మామ్మలు చేసుకుని తింటూవుంటే, మనకు నోరూరేది! మనకూ కొద్దిగా పెట్టేవారు. ఇప్పుడు మనకు, మన పిల్లలకు చేసేవారు, పెట్టే వాళ్ళు ఎవ్వరూ ఇక్కడ లేరు. వున్నకొద్దిమందీ బిజీ...అవకాశం లేదు కూడా! ఒక కప్ అటుకులు, నీళ్ళలో రెండు సార్లు కడిగి, నీరులేకుండా తీసి (వడపోసి), దానిలో, 2 టేబిల్ స్పూన్ లు 'టేమరిండ్ జూస్'(చింతపండు నానపెట్టి తీసిన పులుసు) లేదా 'టేమరిండు పేస్టు', మీకు కావల్సినంత పులుపు వేసి, ఉప్పు, పసుపు కూడా కలపాలి. దీనిలో ఇప్పుడు తాజాగా వేగించిన పోపు: (1టీ స్పూన్ శెనగ పప్పు, కొద్ది. ఆవాలు, 3 ఎర్ర మిరపకాయలు, ఒక పించ్ ఇంగువ, ఒక స్పూన్ నూనె లో వేసి వేగించండి.) కలపండి. కావలిసి వస్తే, ఇంకో 3 స్పూన్స్ కొద్దిగా వేడి చేసిన నూనె, కరివేపాకు కూడా వేసి కలిపి తింటే చాలా రుచిగావుంటుంది! పెరుగుతో కలిపి తినవచ్చు కూడా!

# తథాగతునికి క్షమాపణలతో

జి. వి. ఆర్. కె. శర్మ
బోష్టన్, మాసచూసెట్స్

అవతార పురుషణ్ణనీ , అందరి కోసం దిగి వచ్చేననీ నువ్వనలేదు
దివ్యచక్షువుందని కాని , దైవప్రేరిత ప్రవక్తనని కాని నువ్వు చెప్పుకోలేదు
బధిర పంగ్వంధుల్ని బాగు చేయలేదు ; మృతులను బ్రతికించలేదు
మంత్ర తంత్రాల ప్రసక్తి మొదలే లేదు
నిన్నెవరు లక్ష్యపెట్టారయ్యా ?

నువ్వు ఇష్టకామ్యాలిచ్చావా, కష్టాలు కడతేర్చావా ?
క్రొత్త విషయమేమయినా కనుగొన్నావా ?
ఎంతసేపూ ధర్మమూ, దయాభిక్షా – ఈ పాతపాటే!
ఎవరూ చెప్పనక్ఖర్లేదు ; ఇదంతా మాకు పరిపాటే!
ఇహపరాల వరాలిచ్చే ఇలవేల్పుల్ని
హస్తలాఘవంతో సమ్మోహపరచే స్వాముల్ని
విడిచిపెట్టి నిన్ననుసరించే వెర్రివాడెవడు ?

ప్రవర్తనచే గాని పుట్టుకచేత బ్రాహ్మణత్వం రాదన్నావ్ !
యాత్రలచే, యాగాదులచే, జపహోమాదులచే
కర్మవిపాకం కాదన్నావ్, మోక్షం రాదన్నావ్ !!
ధర్మమార్గం పురుషులకే పరిమితం కాదని స్త్రీలకూ
అర్హత అగ్రవర్ణాల వారికే కాదని అడ్డమైన వాళ్లకూ
సమాన ప్రతిపత్తి నిచ్చావ్, ధర్మదీక్షనిచ్చావ్ –
అపచారం కాదూ ?

అయినా జనబాహుళ్యం నీ సూక్తులు మరిగి
మా మతానికీ, మతగురువులకీ ఎసరు పెడ్తున్నారని బెదరి
నువ్వు అర్థం కాని అనాత్మవాదివనీ
బుద్ధులు చెరిపే పాషండమతాచార్యుడవనీ
నీ బోధలకి వక్రభాష్యాలిచ్చి , నీకు విష్ణ్వవతారపు బురఖా వేసేం !
నీ అష్టాంగమార్గానికి ఎగనామం పెట్టేం !!
అందుకే శుద్ధ బుద్ధావతారమైన నీకు దూషణతిరస్కారాలు
అగపడవు ఐతిహాసిక ప్రశస్తి, పురాణస్తోత్రపాఠాలు
అందుకే భరతభూమినుండి నీకు బహిష్కృతి
నీ ధమ్మపదానికి తిరస్కృతి .

నాగార్జునీయ మాధ్యమిక ప్రవచన మద్వైతుల పరమైపోగా
అసంగ వసుబంధాదుల అభిధర్మగ్రంధాలలభ్యమై ఖిలమైపోగా
అస్తోక బౌద్ధవాఙ్మయం మతవిద్వేషాగ్నికి ఆహుతి కాగా
వీరశైవ శ్రీవైష్ణవ దుస్సహన ప్రచారంలో, ప్రతారణలో
ముష్కర తురుష్క క్రూరాని ప్రహారంలో, మారణహోమంలో
శ్రమణక సంఘం నిర్వీర్యమై, నిహతమై, నిరాశ్రయమైపోగా –

ఆరామ విహారాలను లంజలవాడలుగా, బంజరు బీడులుగా
ప్రఖ్యాత స్తూపాలను పాడుపడిన దిబ్బలుగా
మహావిద్యాకేంద్రాలను మరుభూములుగా
సుందర చైత్యాలను హైందవ మందిరాలుగా
అపురూప బుద్ధప్రతిమలను హరిహరాదుల ప్రతీకలుగా
రూపుమాపిన "స్వమతోద్ధారకులం" !
కుత్సిత బుద్ధులం , కుహనాభక్తులం !!

శతథా విచ్ఛిన్నమైన నీ ధర్మమార్గపు విషాద విస్మయచిహ్నాలు :
సాంచీలో, సారనాథ్‌లో , అమరావతి అజంతాలలో
దగ్ధ పరిత్యక్త ధూళి ధూసరిత శిథిలావశిష్ట పరిదీన మూర్తులు
కనుమరుగై కప్పడి పోయిన నిలువెత్తు నీరవప్రతిమలు –
దుర్మత ఝంఝానిల విదళిత బోధివృక్ష శాఖోపశాఖలు
చిద్రుపలై నలుదిక్కులకూ ఎగని చనిన రావాకులు !
చెదిరే చారిత్రక సైకతాల్లో చెరగని నీ పాదముద్రలు !!

---

*భాగధేయమ్మహో "యిటు వచ్చితోయి !"*
*ఒక సహస్రాబ్ది చనె తలపకయె నిన్ను ;*
*భావి యందైన లేదో సంభావనమ్ము ?*
*అంత దనుక క్షమింపు మనంతచరిత !*

## TELUGU LANGUAGE LEARNING AT COLUMBIA!

*Isn't it time you checked out another Indian language? How about the second largest language of India, the beautiful and easy-to-learn South Indian tongue called Telugu? Don't miss this rare opportunity.*

This year for the first time, language classes in Telugu are being offered at Columbia. There are now Elementary and Intermediate Telugu Language courses available for students of Columbia University (in ANY school or department), Teachers College, Barnard, or other affiliated universities (like Rutgers, NYU, the New School, etc., through cross-registration arrangements). Even unaffiliated students can take these classes, through the School of Continuing Education. These courses will give you skills in speaking, understanding, reading and writing, as well as some rich cultural exposure to the Telugu culture of Andhra Pradesh. The courses are:

**Elementary (TELU1102) - 4 hr/week**
**Intermediate (TELU1202) - 4 hr/week**

The scheduling for these courses is FLEXIBLE, and will be changed to meet students' needs, so please contact the instructor to get more information and to indicate your scheduling preferences. Although enrollments have begun, spaces are still open. The instructor is Dr. Aruna Pulipaka Magier (native speaker and instructor in Telugu, historian from Osmania University, and South Asia Editor of the Bibliography of Asian Studies).

Contact: **apk42@columbia.edu**

# Hyderabad Properties!

## * Booming Investments!! *

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA**, has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad & London (UK)** Properties.

***Hyderabad has been the most Dynamic city in India with tremendous growth and will continue to grow at least for the next 15yrs!***

## *Invest in Hyderabad and get Profited !!!*

**** LONDON Properties:*** We do sell plots in London. * London plots are expected to grow significantly, because of upcoming ***OLYMPICS*** in 2012.

**** Maintanance of Properties in Hyderabad:*** * We do rent out,collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **** We protect your properties!***

*Correspond:*
buy_sell@lakshmirealtors.com

**Lakshmi Realtors**

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
**Tel:** 1-248-432-1850 (VOIP)
or 011-91-40-55615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
**Tel:** 1-248-324-0656.
or 011-91-40-55615573 /72

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**<u>Our Services Include</u>**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**

**Emergencies seen promptly**

Convenient Hours

Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.


Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

AMERICAN EXPRESS
Travel Services
Representative

# *Shanthi Travel, Inc,*

*194 DIAMOND BRIDGE AVE., HAWTHORNE, NEW JERSEY 07506*
*973-423-4444*
*Fax: 973-423-4459*

**Shanthitravel@yahoo.com**

SATYAM SRIKONDA, PRESIDENT

**Authorized Ticket Agent for All Major Airlines to India, Europe, Asia and anywhere worldwide.**

Full Service Cruise, Tours & Travel Service Office Part of American Express Travel Network of 1700 Travel Offices worldwide offering personalized attention

* Professional planning from beginning to end
- FEE-FREE AMERICAN EXPRESS TRAVELERS CHEQUES
- Comes with free passport and credit card replacement Assistance.
  Ask us about additional Benefits and special prices available for booking tours and cruises for American Expresss Cardholders.
  Experienced Travel Counselors to plan, assist and Help for Group Travel for Families,Reunions and Continuting Education Programs.

Hours: Monday-Friday – 10 AM – 5 PM
Saturday -- 10 AM – 12 Noon
FOR EMERGENCIES PLEASE CALL:
973-423-4444 ANY TIME.